తెలుగు దినపత్రిక
# సిరి
People's Voice
వార్త పత్రిక
RNI TG TEL/ 26/A0381
07-04-2026
మంగళవారం హైదరాబాద్
సంపుటి: (volume): 1
సంచిక: (ISSUE): 69
PUBLISHED FROM HYDERABAD పేజీలు-8 వెల:రూ.4 /–

## రేడియం స్టిక్కర్ @ రూ.100 కోట్ల మాయాజాలం!

- సామాన్యుడిపై బలవంతపు భారం
- ఐదు కంపెనీలకే టెండర్ల ధారాదత్తం
- ప్రైవేటు వ్యక్తులకు ప్రభుత్వ సమాచారం..
- స్టిక్కర్ అప్లోడ్ చేస్తేనే రవాణా శాఖకు ఫిట్నెస్ ఇచ్చే అవకాశం
- ప్రభుత్వ నిర్ణయంతో నాలుగింతలు పెరిగిన స్టికర్ రేట్
- ఇదేనా ప్రజా ప్రభుత్వం?.. అంటూ సామాన్యుల పెదవి విరుపు

5



హైదరాబాద్ సిరిన్యూస్ (ప్రత్యేక ప్రతినిది ):

తెలంగాణ ప్రభుత్వ రవాణాశాఖలో స్టిక్కర్ పాలసీ సామాన్యుల పాలిట శాపంగా మారింది. రోడ్డు ప్రమాదాల నివారణలో రేడియం స్టిక్కర్ కచ్చితంగా ఉండాలన్న నిబంధన ఇప్పుడు ప్రైవేట్ వ్యక్తులకు కాసులు కురిపిస్తోంది. దీంతో జీవనోపాధి కోసం కమర్షియల్ వాహనాలు కొనుగోలు చేసిన వారికీ ఇప్పటివరకు వందల్లో ఐన ఖర్చు ఇప్పుడు వేల రూపాయలకు మారిపోయింది.

## ఐక్యతతో పార్టీ గెలుపునకు కృషిచేయాలి

- త్రిస్సూర్ జిల్లాల్లో మంత్రి శ్రీధర్‌బాబు సుడిగాలి ప్రచారం

3







# ఏమి చేసినా ప్రజల కోసమే

## అభివృద్ధిలో అందరినీ కలుపుకునిపోతాం

- మా ఎమ్మెల్యేలు లేరని పనులను ఆపం
- ప్రజలను ఇబ్బంది పెట్టడం మా అభిమతం కాదు
- భట్టి నాటి 'పీపుల్స్ మార్చ్' హామీల అమలు షురూ
- ఆదిలాబాద్ జిల్లాలో రూ.614 కోట్ల పనులు
- ఎయిర్ పోర్టు తెస్తున్నాం పారిశ్రామికంగా అభివృద్ధి చేస్తాం
- పిప్రి 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక' సభలో సీఎం రేవంత్

ఆదిలాబాద్, ఏప్రిల్ 6:

జల్ జంగల్ నినాదంతో పోరాట స్ఫూర్తిని చాటిన కొమురం భీమ్ గడ్డ ఇది.. అభివృద్ధికి నోచుకోని ఆదిలాబాద్‌ను పాలమూరు జిల్లాతో సమానంగా అభివృద్ధి చేయాలని ప్రేంసాగర్ రావు అనేవారు అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గుర్తు చేశారు. ఎన్నికల ముందు భట్టి విక్రమార్క నిర్వహించిన పీపుల్స్ మార్చ్‌కు మూడేళ్లు నిండిన సందర్భంగా ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గం పిప్రిలో సోమవారం జరిగిన ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక బహిరంగ సభలో సీఎం ప్రసంగించారు. పీసీసీ అధ్యక్షుడిగా నిర్మల్‌లో నిరసన తెలిపినా, ఇంద్రవెల్లిలో దండోరా పెట్టినా, భట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్ పాదయాత్ర నిర్వహించినా ప్రజా సమస్యలు పరిష్కారం కోసమే అని తెలిపారు. ధైర్యం భయంగా

మిగతా 2వ పేజీలో..

## రూ.225 కోట్లతో జ్ఞాన సరస్వతి ఆలయ పునర్నిర్మాణం

- ఆధునీకరణ పనులకు సీఎం రేవంత్ శంకుస్థాపన
- ఆలయంలో ప్రత్యేక పూజల నిర్వహణ
- మనవడికి అక్షరాభ్యాసం చేయించిన సీఎం



2

## అంతర్జాతీయ ప్రమాణాలతో గచ్చిబౌలి స్టేడియం

క్రీడల్లో దేశానికి రోల్ మోడల్‌గా తీర్చిదిద్దాలి

స్పోర్ట్స్ హబ్ బోర్డు సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి

2

## గజ్వేల్ బంద్ ప్రశాంతం

కేసీఆర్ కార్యాలయంపై దాడికి నిరసన

3



## బంజారాలకు పార్టీలో తగిన ప్రాధాన్యం

మాజీ ఐపిఎస్ డీటీ నాయక్‌తో కవిత భేటీ

3

## అంతరాలు లేని సమాజ నిర్మాణమే లక్ష్యం

- ఇక్కడ సభ సీఎం రేవంత్ రెడ్డి ఆలోచన
- రూ.1238 కోట్ల పనులకు శంకుస్థాపన చేశాం
- ప్రజలే కేంద్రంగా మా పాలన
- ప్రజల ఆలోచనే మా విధానం
- పిప్రి బహిరంగ సభలో డిప్యూటీ సీఎం భట్టి

3





## పాత బస్తీని మజ్లిస్‌కు రాసిచ్చారా

- దౌర్జన్యాలు, దొంగతనాలకి అనుమతిచ్చారా?
- అధికారులు, పోలీసులపై దాడి చేస్తున్నా చర్యలు తీసుకోరేం
- మీ చేతగానితనానికి నిదర్శనం ఇదే
- కాంగ్రెస్ పాలనలో హిందువులకు రక్షణ లేదు
- పాత బస్తీనే అభివృద్ధి చేయలేరు.. ఆదిలాబాద్ అభివృద్ధి ఓ జోక్
- సీఎం రేవంత్‌పై నిప్పులు చెరిగిన కేంద్ర మంత్రి బండి

2



## ఫుడ్ సేఫ్టీ అందరి బాధ్యత

- అవేర్‌నెస్ వాకథాన్‌లో మంత్రి దామోదర్

హైదరాబాద్,ఏప్రిల్ 6:

ఫుడ్ సేఫ్టీ అనేది ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదు, ఆహార ఉత్పత్తిదారులు, వ్యాపారులు, వినియోగదారులందరి సమష్టి బాధ్యత అని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ పేర్కొన్నారు. ఫుడ్ సేఫ్టీ అవేర్‌నెస్ వాకథాన్‌లో సోమవారం పాల్గొన్న ఆయన జల విహార్ వద్ద జెండా ఊపి వాక్‌ను ప్రారంభించారు. హెచ్‌ఎండీఏ గ్రౌండ్స్‌లో వాకథాన్ ముగింపు సభలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రస్తుతం చిన్నవి, పెద్దవి కలిపి

మిగతా 3వ పేజీలో..



## ఆరు గ్యారెంటీలపై గ్రామాలకు వెళితే తెలుస్తుంది

- ఏ మేరకు అమలు జరిగిందో ప్రజలను అడగండి
- కేరళకు వెళ్లి అబద్దాలు ప్రచారం చేయడం కాదు
- మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి విమర్శలు

2

## సామాన్య కార్యకర్తలే బలగం

- బీజేపీ ఆవిర్భావ దిన వేడుకల్లో రామచందర్ రావు

హైదరాబాద్, ఏప్రిల్ 6:

కోట్లాదిమంది కార్యకర్తల నిస్వార్థ త్యాగం, అంకితభావం వల్లే బీజేపీ నేడు ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ శక్తిగా ఎదిగిందని పార్టీ

మిగతా 3వ పేజీలో..





3

## కోహెడ మార్కెట్ భూమిపై రేవంత్ రెడ్డి కన్ను

- రూ.3 వేల కోట్ల భూమిని అనుయాయులకు కట్టబెట్టే కుట్ర
- పండ్ల మార్కెట్ సందర్శనలో మాజీ మంత్రి హరీశ్ రావు ధ్వజం

## అర్హులైన జర్నలిస్టులకు అక్రెడిటేషన్ జారీ

- సమాచార పౌరసంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ సిహెచ్ ప్రియాంక



3



# గజ్వేల్ బంద్ ప్రశాంతం

- **కేసీఆర్ కార్యాలయంపై దాడికి నిరసన**

**గజ్వేల్, , ఏప్రిల్ 6:**

గజ్వేల్‌లో బంద్ ప్రశాంతంగా కొనసాగుతోంది. వ్యాపారులు స్వచ్ఛందంగా షాపులను మూసివేశారు. ఆర్టీసీ బస్సులన్నీ డిపోకే పరిమితమయ్యాయి. దీంతో రోడ్లు నిర్మానుష్యంగా మారాయి. బంద్ సందర్భంగా బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి వంటేరు ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ నేతలు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసుపై దాడి చేయడం దుర్మార్గమని అన్నారు. ఇంటెలిజెన్స్ డిపార్ట్‌మెంట్‌కు దాడుల సమాచారం ఉందా లేదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ నేతలు హామీలపై దృష్టి సారించాలని సూచించారు. హామీలను మరిచి ప్రతిపక్షాలపై దాడులు చేయడమేంటని ప్రతాప్‌రెడ్డి మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రజాప్రతినిధులంతా వారి ఆఫీసుల్లో మోదీ ఫొటో పెట్టారా అని నిలదీశారు. బీజేపీ ఎమ్మెల్యేల ఆఫీసుల్లోనూ సీఎం ఫొటో పెట్టిస్తారా అని ప్రశ్నించారు. గజ్వేల్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంపై కాంగ్రెస్ శ్రేణుల దాడికి నిరసనగా బీఆర్ఎస్ శ్రేణుల పిలుపు మేరకు గజ్వేల్ ప్రజ్ఞాపూర్‌లో స్వచ్ఛందంగా బంద్ పాటిస్తున్నారు. బంద్‌లో భాగంగా ఆర్టీసీ డిపో ముందు బీఆర్ఎస్ శ్రేణులు బైఠాయించి నిరసన తెలిపారు. ఈ నిరసనలో వంటేరు ప్రతాప్ రెడ్డి, ఇతర నాయకులు పాల్గొన్నారు

## బంజారాలకు పార్టీలో
# తగిన ప్రాధాన్యం

**హైదరాబాద్, ఏప్రిల్ 6:**



ఈనెల 25న కొత్త రాజకీయ పార్టీ ప్రకటించబోతున్న తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అందుకు తగినట్లుగా వ్యూహాలు రచిస్తున్నారు. అన్ని వర్గాల ప్రజలను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఈ మేరకు ఇటీవల సింగరేణి కార్మికులతో భేటీ అవగా తాజాగా సోమవారం బంజారా నేతలను కలిశారు. రిటైర్డ్ అడిషనల్ డీజీ డీటీ నాయక్ సహా పలువురు బంజారా ప్రముఖులతో కవిత భేటీ అయ్యారు. హైదరాబాద్‌లోని డీటీ నాయక్ నివాసానికి వెళ్లిన కవిత మర్యాద పూర్వకంగా వారితో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా తన కొత్త రాజకీయ పార్టీకి మద్దతు ఇవ్వాలని కవిత వారిని కోరారు. పార్టీ ఏర్పాటు నేపథ్యంలో బంజారా సమాజం కోసం ఏం చేయాలనే దానిపై వారితో కూలంకషంగా ఆమె చర్చించారు. ఆ సామాజిక వర్గానికి ఏం చేయాలో అడిగి పూర్తి వివరాలు తెలుసుకున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చరిత్రలోనే బంజారాలకు మంత్రివర్గంలో ప్రాతినిధ్యం లేకపోవడం ఇదే మొదటిసారి అని కవిత ఆవేదన వ్యక్తం చేశారు. తాము ఏర్పాటు చేయబోయే పార్టీలో వారికి సముచిత అవకాశాలు కల్పిస్తామని హా ఇచ్చారు. ఈ మేరకు బంజారా ప్రముఖులంతా తాము ఏర్పాటు చేయబోయే పార్టీకి సలహాలు, సూచనలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ప్రత్యక్ష రాజకీయాల్లో ప్రవేశించాలనుకునే వారిని తమ పార్టీలోకి సాదరంగా ఆహ్వానిస్తున్నట్లు కల్వకుంట్ల కవిత పిలుపునిచ్చారు.

# సామాన్య కార్యకర్తలే బలగం

**మొదటిపేజీ తరువాయి**



రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచందర్‌రావు అన్నారు. అందుకు కృషిచేసిన ప్రతి కార్యకర్తకు పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో పార్టీ ఆవిర్భావ దిన వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఇది కేవలం సంబరాలు చేసుకునే రోజు మాత్రమే కాదని, దేశమే ప్రథమం అనే సిద్ధాంతం పట్ల నిబద్ధతను చాటుకునే గర్వకారణమైన రోజని పేర్కొన్నారు. సామాన్య కార్యకర్తలే బలగంగా, దేశ హితమే పరమావధిగా ప్రారంభమైన బీజేపీ నేడు ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ శక్తిగా ఎదిగిందని, నాడు శ్యామా ప్రసాద్ ముఖర్జీ, దీన్ దయాళ్ ఉపాధ్యాయ, అటల్ బిహారీ వాజ్‌పేయి వంటి మహనీయులు వేసిన పునాదులపై నేడు పార్టీ అప్రతిహతంగా దూసుకుపోతోందని అన్నారు. తెలంగాణలో ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం, ప్రజల గొంతుకగా ప్రతీ కార్యకర్త పనిచేయాలన్నారు. ప్రధాని మోదీ నాయకత్వంలో దృఢమైన, స్వయం సమృద్ధమైన 'వికసిత్ భారత' నిర్మాణంలో ప్రతీ కార్యకర్త భాగస్వామి కావాలని రామచందర్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, జాతీయ నాయకుడు మురళీధర్ రావు, శాసనమండలి ఫ్లోర్ లీడర్ ఏవీఎన్ రెడ్డి, ఎమ్మెల్సీ మల్క కొమురయ్య, రాష్ట్ర సంస్థాగత ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ తివారీ, ఇతర ముఖ్య నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అర్హులైన జర్నలిస్టులకు అక్రెడిటేషన్ జారీ

**హైదరాబాద్ బ్యూరో, ఏప్రిల్ 06:**

జర్నలిస్టుల అక్రిడిటేషన్ దరఖాస్తుల ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని సమాచార పౌరసంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ సిహెచ్ ప్రియాంక సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తుల ప్రక్రియపై ఇటీవల మీడియాలో వస్తున్న వార్తలపై జర్నలిస్టులు ఎటువంటి ఆందోళన చెందవద్దని కమిషనర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర స్థాయిలో ఇప్పటి వరకు వచ్చిన దరఖాస్తులను ఈ నెల 10వ తేదీన జరిగే రాష్ట్ర స్థాయి అక్రిడిటేషన్ కమిటీ సమావేశంలో స్క్రూట్నీ చేసి అర్హులైన జర్నలిస్టులకు కొత్త అక్రిడిటేషన్ కార్డులను మంజూరి చేస్తూ నూతన కార్డులు జారీ చేయడం జరుగుతుందని, అర్హులైన జర్నలిస్టు ఆన్లైన్ లో తమ దరఖాస్తులను అప్లోడ్ చేసుకోవాలని, ఏప్రిల్ మాసంలో అక్రడేషన్ జారీ ప్రక్రియ పూర్తి చేయడం జరుగుతుందని, కమిషనర్ సిహెచ్ ప్రియాంక ప్రకటనలో తెలిపారు. అదేవిధం జిల్లా స్థాయిలో కూడా ఈనెలలోనే జిల్లా కమిటీలు సమావేశాలు ఏర్పాటు చేసి అర్హులైన జర్నలిస్టులకు అక్రెడిటేషన్లు జారీ చేయడం జరుగుతుందని, కావున జిల్లాలో జిల్లా స్థాయి దరఖాస్తు చేసుకొనే అర్హులైన జర్నలిస్టులు వెంటనే తమ దరఖాస్తులను ఆన్లైన్లో చేసుకోవాలని ఆమె ఆ ప్రకటనలో కోరారు.

# అంతరాలు లేని సమాజ నిర్మాణమే లక్ష్యం

**ఆదిలాబాద్,ఏప్రిల్ 6:**

ఈ రాష్ట్రంలో పుట్టడం పెరగడం మా అదృష్టం అని ప్రజలు అనుకునే రీతిలో పాలన చేస్తున్నామని, ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ఎన్నికల ముందు భట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్ సందర్భంగా ఇచ్చిన హామీల అమలుకు సంబధించి సోమవారం జిల్లాలో పలు పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు జరిగాయి. ఈ సందర్భంగా బోథ్ నియోజకవర్గం పిప్రిలో జరిగిన ప్రజా పాలనప్రగతి ప్రణాళిక బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. ఇక్కడ బహిరంగ ఏర్పాటు నా ఆలోచన కాదు.. ముఖ్యమంత్రి ఆలోచన అని చెప్పారు. 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళికకు సంబంధించి చర్చిస్తున్న క్రమంలో మనది ప్రజల ప్రభుత్వం.. 99 రోజుల ప్రగతి ప్రణాళికలో భాగంగా భారీ బహిరంగ సభ నిర్వహిద్దాం.. పిప్రి నుంచి ఖమ్మం వరకు మీరు నడుస్తూ ప్రజలకు అనేక హామీలు ఇచ్చి ఉంటారు.. వారు చెప్పిన అనేక సమస్యలు విని ఉంటారు.. వాటికి సంబంధించిన పనులను వెంటనే మంజూరు చేసి అమలు చేయాల్సిన బాధ్యత మనపై ఉంది.. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఆ హామీలన్నీ అమలు చేసి నిజం చేద్దాం.. అదే నిజమైన ప్రజా పాలన' అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టంగా చెప్పారన్నారు. ఆనాడు మండుటెండల్లో నాతో నడిచి పాదయాత్రను విజయవంతం చేశారు.. ఈరోజు రూ.1238 కోట్ల విలువైన పనులు అన్నిటికీ సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారని భట్టి విక్రమార్క చెబుతూ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇది ఒక రాజకీయ సభ కాదు.. ఆనాడు తాను ప్రజలతో ఏర్పరచుకున్న అనుబంధం ఈ సభ అని పేర్కొన్నారు. అధికారంలోకి రావడానికి రాజకీయ పార్టీలు అనేక హామీలు ఇస్తాయి.. కానీ అధికారంలోకి రాగానే మర్చిపోతాయి.. కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని యావత్ కేబినెట్ తాము పాలకులం కాదు సేవకులం అనే భావనతో ప్రజా సంక్షేమం కోసం పనిచేస్తున్నామని తెలిపారు. అధికారం అంటే హోదా అని అధికారం అంటే పెత్తనం చేయడమే అనే ఆలోచన సీఎం రేవంత్ రెడ్డికి గాని, డిప్యూటీ సీఎంగా నాకు కానీ, తమ కేబినెట్ సభ్యులకు గానీ లేదు అన్నారు. అందుకే అధికారంలోకి వచ్చిన రెండేళ్ల కాలంలోనే 99% హామీలు అమలు చేసిన గొప్ప ప్రభుత్వం తమది అని¾ చెప్పారు. ఉమ్మడి ఆదిలాబాద్ ప్రాంతంలో నడుస్తున్నప్పుడు ఇల్లు లేదని, పదేళ్లుగా ఇల్లు కోసం గోడు వెళ్ళబోసుకుంటున్నామని అనేకమంది ఎన్నికల ముందు ఆవేదన వ్యక్తం చేశారు.. ఓవైపు పిసిసి అధ్యక్షుడిగా రేవంత్ రెడ్డి, సీఎల్పీ నేతగా తాను పాదయాత్ర చేశాము. ఆనాడు మాతో గోడు వెళ్ళబోసుకున్న ఆడబిడ్డల మాటలను దృష్టిలో పెట్టుకొని అధికారంలోకి రాగానే రూ.22,500 కోట్లతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ప్రారంభించాం.. నియోజకవర్గానికి 3500 చొప్పున రాష్ట్రంలో నాలుగున్నర లక్షల ఇళ్లను మంజూరు చేసి నిర్మాణాలు ప్రారంభించి చిత్తశుద్ధిని చాటుకున్న ప్రభుత్వం తమది అని డిప్యూటీ సీఎం తెలిపారు. తొమ్మిది రోజుల్లోనే రూ.9 వేల కోట్లు రైతుల ఖాతాల్లో వేశాం.. నిన్న కూడా ప్రతి రైతు ఖాతాలో రైతు భరోసా నిధులు విడుదల చేశామని తెలిపారు.

*ప్రపంచంతో మన బిడ్డలు పోటీపడేలా యంగ్ ఇండియా స్కూల్స్*

రాష్ట్ర ప్రభుత్వానికి మానవీయ కోణం ఉంది. అంతరాలు లేని సమాజం నిర్మించాలన్న ఆలోచనతో ప్రపంచంతో మన బిడ్డలు పోటీపడేలా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆలోచన చేశారు. ఒక్కో పాఠశాలను రూ.200 కోట్లతో నిర్మిస్తున్నామన్నారు. దేశంలోని ఏ రాష్ట్రంలో ఈ తరహా పాఠశాలలు లేవంటూ అన్ని వర్గాల పిల్లలను ఒకే దగ్గర చదివిస్తూ వసుదైక కుటుంబంగా రాష్ట్రం ఎదగాలన్నదే సీఎం ఆలోచన అని అన్నారు. ఈరోజు ఒక్కరోజే మూడు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలకు శంకుస్థాపన చేసినట్టు తెలిపారు. ఇచ్చిన హామీలు అమలు చేయడమే కాదు కొత్తగా అనేక పథకాలు అమలు చేస్తుంటే ఇతర రాష్ట్రాల నుంచి ఫోన్లు చేసి మీ రాష్ట్రంలో ఇన్ని పథకాలు ఎలా అమలు చేయగలుగుతున్నారని ఆశ్చర్యపోతూ అడుగుతున్నారని డిప్యూటీ సీఎం తెలిపారు. ఇంటి పెద్దకు అనుకోని ప్రమాదం జరిగితే భరోసాగా నిలవాలన్న ఆలోచనతో రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల ఇందిరమ్మ ప్రమాద బీమా సౌకర్యం కల్పించామని, ఆదిలాబాద్ లాంటి జిల్లాల్లో బిడ్డలు పాఠశాలకు వెళ్లాలంటే అర్ధాకలితో ఉపాధ్యాయులు చెప్పే పాఠాలు తలకెక్కని పరిస్థితి.. అందుకని రాష్ట్రంలోని ఏ బిడ్డా ఆకలితో బడికి వెళ్ళవద్దని భావించిన సీఎం ప్రతి బిడ్డకు బడికి రాగానే ఉదయం అల్పాహారంతోపాటు రాగి జావ లేదంటే పాలు ఇవ్వాలని నిర్ణయించామని తెలిపారు. అక్షరాన్ని ఆయుధంగా మార్చుకుని తన కుటుంబాన్ని కాదు రాష్ట్రాన్ని పైకి తెస్తారని విద్య కోసం ఎన్ని కోట్లయినా ఖర్చు పెట్టడానికి ముఖ్యమంత్రి సిద్ధంగా ఉన్నారన్నారు. ఎంతో దూరం నుంచి ఎండలో పెద్ద సంఖ్యలో ప్రజలు సభకు తరలివచ్చారంటూ సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎంగా తాను. కేబినెట్ సహచరులం అందరం గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చాం.. పేదలు, రైతుల పరిస్థితి తెలిసిన వాళ్లం అని డిప్యూటీ సీఎం చెప్పారు. ప్రజలే కేంద్రంగా పాలన సాగాలి.. ప్రజల ఆలోచన మా విధానం.. ప్రజల ఆలోచన మా ఎజెండా అని చెప్పారు. ప్రపంచంలో అభివృద్ధి చెందిన దేశాలతో రాష్ట్రం పోటీ పడాలనేదే తమ కేబినెట్ ఆలోచన.. మాకు వ్యక్తిగత అజెండాలు లేవు అని డిప్యూటీ సీఎం తెలిపారు. రాష్ట్రం బాగుపడాలి.. మహిళలు, పేదలు బాగుపడాలి.. కోరి తెచ్చుకున్న తెలంగాణను ప్రజలే పాలించాలి.. ఫ్యూడల్స్ ద్వారా కాదు అని స్పష్టం చేశారు. అలాంటి ఈ ప్రభుత్వాన్ని గుండెల్లో పెట్టుకొని కాపాడుకోవాలని ప్రజలకు భట్టి విక్రమార్క విజ్ఞప్తి చేశారు. పైసా పైసా పోగు చేస్తాం.. ప్రజలకే పంచుతాం అన్నారు. నిరుద్యోగ యువత స్వయం ఉపాధి కోసం రాజీవ్ యువ వికాసం, కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తాం అన్నారు. ఈ సదర్భంగా సీఎం కప్ రెండో ఎడిషన్‌లో వివిధ క్రీడలలో ఆదిలాబాద్ జిల్లా 32 పత□కాలను సాధించి రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిచిన నేపథ్యంలో క్రీడాకారులకు సీఎం రేవంత్‌రెడ్డి ట్రోఫీని అందజేశారు.

# ఫుడ్ సేఫ్టీ అందరి బాధ్యత

**మొదటిపేజీ తరువాయి**

సుమారు 1.41 లక్షల ఆహార వ్యాపార సంస్థలు ఉన్నాయని, వీటిలో 80 శాతం పట్టణ ప్రాంతాల్లోనే కేంద్రీకృతమై ఉండటం నగరాల్లో తినడానికి సిద్ధంగా, ప్రాసెస్డ్ ఆహార పదార్థాలకు ఉన్న అధిక డిమాండ్‌ను స్పష్టంగా తెలియజేస్తోందని అన్నారు. దురదృష్టవశాత్తూ ఈ పరిస్థితిని కొంతమంది దుర్వినియోగం చేస్తూ దాదాపు ప్రతీ ఆహార పదార్థంలో కల్తీకి పాల్పడుతున్నారన్నారు. ఉప్పు, పప్పులు, చింతపండు, చక్కెర, చాయ్ పత్తి.. ఇలా దేన్నీ వదలడం లేదని, ఇంకొంతమంది నాసిరకం నూనెలు, నాణ్యత లేని పదార్థాలతో ఆహారం తయారు చేసి విక్రయిస్తున్నారని, ఇలాంటి కల్తీ, నాసిరకం ఆహారం వినియోగం తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు దారితీస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. కల్తీ, నాసిరకం ఆహారం తిన్న ప్రజలు జీర్ణకోశ సంబంధిత వ్యాధుల బారిన పడుతున్నారని, దీర్ఘకాలంలో మధుమేహం, రక్తపోటు, గుండె, మూత్రపిండాల వ్యాధులు, అధిక బరువు వంటి సమస్యలకు కూడా కల్తీ, నాసిరకం ఆహారం కారణమవుతుందని వైద్యులు చెబుతున్నారని తెలిపారు. హైదరాబాద్‌తోపాటు తెలంగాణ అంతటా నాన్‌కమ్యూనికబుల్ వ్యాధులు పెరుగుతుండటానికి అనారోగ్యకర ఆహార అలవాట్లు ఒక ప్రధాన కారణంగా నిలుస్తున్నాయన్నారు. ఈ రోగాల వల్ల ప్రజలు శారీరకంగా ఇబ్బందిపడడంతో పాటు ఆర్థికంగా కూడా నష్టపోతున్నారని, పరోక్షంగా ఇదంతా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై ప్రభావం పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ఫుడ్ సేఫ్టీ విషయంలో అత్యంత కఠినంగా వ్యవహరించాలని ప్రభుత్వం నిర్ణయించిందని, భవిష్యత్తులో తనిఖీలను మరింత కఠినతరం చేసి, ఎలాంటి రాజీ లేకుండా చర్యలు కొనసాగిస్తామని మంత్రి దామోదꜱ స్పష్టం చేశారు. ఫుడ్ సేఫ్టీ అమలు వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని, కొత్తగా 24 మంది ఫుడ్ ఇన్‌స్పెక్టర్లను నియమించామని, ఐదు మొబైల్ ఫుడ్ టెస్టింగ్ వాహనాలను రంగంలోకి దింపామని చెప్పారు. నిజామాబాద్, హన్మకొండ, మహబూబ్‌నగర్ ప్రాంతాల్లో రూ.15 కోట్లతో మూడు కొత్త రీజినల్ ఫుడ్ టెస్టింగ్ ల్యాబ్‌లను ఏర్పాటు చేయాలని నిర్ణయించామన్నారు. డ్రగ్స్ నిర్మూలనకు ఈగల్ వ్యవస్థను ఏర్పాటు చేసినట్టు ఫుడ్ సేఫ్టీ కోసం కూడా ఒక ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయాలని సీఎం సంకల్పించారని తెలిపారు. శాస్త్రీయ అధ్యయనం అనంతరం త్వరలోనే కొత్త వ్యవస్థను అమల్లోకి తీసుకొచ్చి ఆహార కల్తీ కేటుగాళ్లపై పీడీ యాక్ట్ వంటి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి పౌరుడికి సురక్షితమైన, పరిశుభ్రమైన, నాణ్యమైన ఆహారం అందేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామన్నారు.



అదే సమయంలో ఫుడ్ ఇండస్ట్రీ ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తూ పెద్దఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తోందని, ఈ రంగం అభివృద్ధిని ప్రభుత్వం ప్రోత్సహిస్తూనే బాధ్యతతో కూడిన వృద్ధిని కూడా ఆశిస్తోందని అన్నారు. 'ఈట్ రైట్ స్టే హెల్తీ' అనే సందేశాన్ని అందరం ఆచరిద్దాం.. కలిసికట్టుగా ఆరోగ్య తెలంగాణ నిర్మించుకుందాం అని మంత్రి రాజనర్సింహ పిలుపునిచ్చారు. వెయ్యిమంది విద్యార్థులు, యువత జలవిహార్ నుంచి హెచఎండీఏ గ్రౌండ్స్ వరకూ ఉత్సాహంగా సాగిన ఫుడ్ సేఫ్టీ అవేర్‌నెస్ వాకథాన్‌టో ఆరోగ్య శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ క్రిస్టినా జడ్ చొంగ్తు, హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్, ఫుడ్ సేఫ్టీ కమిషనర్ సంగీత సత్యనారాయణ, హైదరాబాద్ కలెక్టర్ హరిచందన, తదితరులతో కలిసి మంత్రి రాజనర్సింహ నడిచారు.





## ఐక్యతతో పార్టీ
## గెలుపునకు కృషిచేయాలి

- **త్రిస్సూర్ జిల్లాల్లో మంత్రి శ్రీధర్‌బాబు సుడిగాలి ప్రచారం**

**హైదరాబాద్, ఏప్రిల్ 6:**

శాసనసభ ఎన్నికలు జరుగుతున్న కేరళంలోని త్రిస్సూర్ జిల్లాలో సోమవారం తెలంగాణ ఐటి, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు కాంగ్రెస్ అభ్యర్థుల తరపున ప్రచారం నిర్వహించారు. త్రిస్సూర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు జోసెఫ్ తాజెట్‌తో కలిసి ఆయన రెండు రోజులుగా ఒల్లూర్, నట్టిక, కైపమండలం, పుదుక్కాడ్, చలకుడి, కోడుంగల్లూర్, మనలూర్ తదితర అసెంబ్లీ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ అభ్యర్థులతో కలిసి ప్రచార కార్యక్రమాల్లో పాలుపంచుకున్నారు. త్రిస్సూర్ జిల్లాలో 13 శాసనసభ నియోజకవర్గాలు ఉండగా 2021 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఆధ్వర్యంలోని యూడీఎఫ్ రెండు స్థానాలను మాత్రమే దక్కించుకుంది. ఈసారి అధికార ఎల్డీఎఫ్ తీవ్రస్థాయిలో ప్రజావ్యతిరేకతను ఎదుర్కొంటున్న నేపథ్యంలో త్రిస్సూర్ జిల్లాలో కాంగ్రెస్ మెజారిటీ సీట్లను దక్కించుకునే అవకాశం ఉందని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. పగలంతా ఎన్నికల ప్రచారంలో బిజీగా ఉంటున్న శ్రీధర్‌బాబు రాత్రి వేళ కాంగ్రెస్ సీనియర్ నేతలతో సమావేశాలు నిర్వహిస్తున్నారు. పార్టీ గెలుపునకు అందరూ ఐకమత్యంగా కలిసి పనిచేయాలని పార్టీ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు. సోమవారం మహారాష్ట్రలోని పశ్చిమ నాగపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే, నాగపూర్ డీసీసీ అధ్యక్షుడైన వికాస్ ఠాక్రే శ్రీధర్‌బాబు ను మర్యాదపూర్వకంగా కలిసి ఎన్నికల ప్రచారం తీరుతెన్నులపై చర్చించారు.

# కోహెడ మార్కెట్ భూమిపై రేవంత్ రెడ్డి కన్ను

**కోహెడ, ఏప్రిల్ 6:**

ఈరోజు ఇక్కడికి రాజకీయాల కోసం రాలేదు.. రైతుల కోసం వచ్చాను.. ఈ సమస్య బీఆర్ఎస్ పార్టీదో కాంగ్రెస్ పార్టీదో కాదు ఇది రైతుల సమస్య అని మాజీ మంత్రి, సిద్దిపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే టి.హరీష్‌రావు అన్నారు. కోహెడ పండ్ల మార్కెట్‌ను సోమవారం సందర్శించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ ప్రభుత్వమైనా రైతుల కోసం పని చేయాలి.. దళారుల కోసం కాదు.. ఈ వేదిక నుండి సీఎం రేవంత్ రెడ్డిని, వ్యవసాయ శాఖ మంత్రిని కోరుతున్నా.. లక్షలాదిమంది రైతుల కోసం ఆలోచించండి తప్ప నలుగురైదుగురు దళారుల కోసం కాదు.. అని అన్నారు. గడ్డిఅన్నారం ఫ్రూట్ మార్కెట్లో ట్రాఫిక్ తగ్గించడానికి భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఇక్కడ 200 ఎకరాల్లో ఈ మార్కెట్‌ను నిర్మించాలని ఆనాడు కేసీఆర్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని గుర్తు చేశారు. తాను మార్కెటింగ్ శాఖ మంత్రిగా ఉన్నపుడు మంచిరెడ్డి కిషన్ రెడ్డి తనతో కొట్లాడి రూ.10 కోట్లను ఫ్రూట్ మార్కెట్ కోసం చేసిన భూసేకరణలో భాగంగా ఇక్కడ రైతులకు ఇప్పించారన్నారు. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా ఇక్కడ ఫ్రూట్ మార్కెట్ కట్టాలనుకుని 2020లో జీవో 11 ద్వారా ఈ మార్కెట్‌ను నోటిఫై చేశామని, జీవో 216 ప్రకారం రూ.350 కోట్ల డబ్బులను మార్కెట్ కోసం బ్యాంక్ అకౌంట్‌లో ఉంచామని హరీష్‌రావు వివరించారు. రూ.1,000 కోట్లతో డీపీఆర్ తయారు చేశామని, భవిష్యత్తులో ఇక్కడే ఫ్లవర్ మార్కెట్ రావాలి.. ఫిష్ మార్కెట్ రావాలని తీర్చిదిద్దామని చెప్పారు. వందేళ్లను దృష్టిలో పెట్టుకొని మార్కెట్‌కు రూపకల్పన చేశామన్నారు. డబ్బులు, భూమి సిద్ధంగా ఉన్నా కాంగ్రెస్ ప్రభుత్వం పని ముందుకు తీసుకెళ్లకపోగా దాదాపు రూ.3 వేల కోట్ల విలువైన ఈ భూమిని అమ్మాలని, టీజీఐఐసీకి ఇచ్చి తమ వాళ్లకు కట్టబెట్టాలని చూస్తున్నదని హరీష్‌రావు ఆరోపించారు. రోజూ 2530 వేల మంది రైతులకు ఉపయోగపడేది ముఖ్యమా.. లేక నలుగురైదుగురు వ్యాపారులు ముఖ్యమా అని హరీష్‌రావు ప్రశ్నించారు. ఇక్కడ భూములకు ప్రత్యామ్నాయంగా దిల్ భూముల్లో మార్కెట్ కట్టిస్తాం అంటున్నారు. ఆ దిల్ భూముల జోలికి వెళ్లొద్దని హైకోర్టు ఆదేశాలు ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇన్వాల్వ్ ఉంది. ఎస్సీ రైతులు పంట పండిస్తున్నారు. అలాంటి భూమి ప్రత్యామ్నాయంగా ఇస్తామంటే ఎలా నమ్మాలి అని హరీష్‌రావు ప్రశ్నించారు. రేవంత్ రెడ్డికి భూముల మీద కన్ను పడింది.. ఎక్కడ భూములు ఉన్నా వాటిని అమ్మేయడమే పనిగా పెట్టుకున్నాడని ఘాటుగా విమర్శించారు. నీ కమీషన్ల కోసం రైతుల భూములు కూడా వదిలిపెట్టవా రేవంత్ రెడ్డీ అని నిలదీశారు. కబ్జాలకు కాదేదీ అనర్హం అన్నట్లు మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో ఉన్న ఈ మార్కెట్ భూములపై కన్ను పడింది.. కూరగాయలు, పండ్లు పండించే రైతుల కోసం ఉన్న మార్కెట్ భూమిని అమ్మేస్తావా.. ఈ మార్కెట్‌ను ఆపే కుట్ర జరుగుతున్నది అని ఆందోళన వ్యక్తం చేశారు. అంతర్జాతీయ స్థాయిలో ఇక్కడ మార్కెట్ వచ్చేదాకా బీఆరఎస్ కొట్లాడుతుందని ఆయన హెచ్చరించారు. రాష్ట్రంలో ఇప్పటివరకు కోటి ఎకరాల భూమిని నిషేధిత భూముల్లో చేర్చారంటూ ఆ భూముల్లో రైతుల భూములు చేర్చి రైతులను ఇబ్బంది పెట్టొద్దని కోరుతున్నామని హరీష్‌రావు చెప్పారు. స్వయంగా మీరు రైతు కాబట్టి ప్రభుత్వంతో కొట్లాడి ఇక్కడే మార్కెట్‌ను నిర్మించాలి అని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు కోరుతున్నాన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్ రెడ్డి, ఎమ్మెల్యేలు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, బండారు లక్ష్మారెడ్డి, కాలేరు వెంకటేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## నేడే వరంగల్ వేదికగా ఆర్టీజియన్ల మహాధర్నా

### యాజమాన్యం నియంతృత్వంపై నల్లచొక్కాలతో నిరసన

**20 వేలకుపైగా కార్మికులు హాజరవుతారని అంచనా!**

**హైదరాబాద్ ఏప్రిల్ 6,(సిరిన్యూస్).**

ఏళ్లుగా పనిచేస్తున్నా వాళ్ళను కనీసం ఉగ్యోగులుగా గుర్తించలేదు .గత ప్రభుత్వంలో 2017 జూన్లో ఆర్టిసియన్ అనే పేరుతో తక్కువ స్కేల్ ,తోటి ఉద్యోగులకు బిన్నంగా నిబంధనలతో కూడిన క్రమబద్దీకరణ చేసారు. అప్పటినుండి జరిగిన నియామకాలపై విద్యుత్ ఆర్టిజన్లు తమ గళం ఎత్తుతూనే ఉన్నారు.యాజమాన్యం పలుమార్లు చర్చలకు పిలిచినా పరిష్కారం ప్రభుత్వమే చేయాలనీ చేతులెత్తేసింది.ఇక ఎన్నో పోరాటాల తరువాత గత నెలనుండి అర్టిసియన్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో నిరసనలు మొదలుపెట్టారు.ఈ మేరకు పలు దఫాలుగా నిరసన చేపట్టినా యాజమాన్యం చర్చలకు పిలవలేదు.దింతో అన్ని యూనియన్ల మద్దతుతో మంగళవారం వరంగల్ కేంద్రంగా మహాధర్నా నిర్వహించనున్నారు. ఇందుకోసం నల్ల చొక్కాలతో నిరసన తెలపాలని ఆర్టిసియన్లు నిర్ణయించారు.ఈ మహా ధర్నా టీజీఎన్పీడీసీల్ ప్రధాన కార్యాలయం ఎదుట జరగనుంది.జాక్ ఆధ్వర్యంలో జరగనున్న ధర్నాకు అన్ని ప్రధాన సంఘాలు మద్దతు ఇస్తుండటం మూలంగా దాదాపు 20 వేల మందికి పైగా ఆర్టిసియన్లు,ఉద్యోగ సంఘాల నాయకులు పాల్గొంటారని జాక్ అంచనా వేస్తోంది. ఇవే ప్రధాన డిమాండ్లు తెలంగాణ విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న ఆర్టిజన్ కార్మికులందరికీ కన్వర్షన్ (స్థిర ఉద్యోగులుగా మార్పు) కల్పించాలి.ఆర్టిజన్ కార్మికులకు ఏపిఎస్ఈబి రూల్స్ అమలు చేయాలి.04-12-2016కు ముందు అన్ని అర్హతలు కలిగి ఉన్నప్పటికీ ఆర్టిజన్లుగా గుర్తించని వారందరినీ ఆర్టిజన్ ఉద్యోగులుగా గుర్తించాలి.టీజీఎన్పి,డీసిఎల్ ,టీజీస్పీడీసీల్ పరిధిలో పనిచేస్తున్న ఆన్-మన్ కార్మికులను కూడా ఆర్టిజన్ కార్మికులుగా గుర్తించాలి.ఈ డిమాండ్లు వెంటనే పరిష్కరించకపోతే, సమ్మె దిశగా ఉద్యమం చేపడతామని జాక్ నాయకులు హెచ్చరించారు.

## డ్రంకెన్ డ్రైవ్10 వేల జరిమానా




**తూప్రాన్ ఏప్రిల్ 6 సిరి న్యూస్**

తూప్రాన్ మున్సిపల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం రోజు సాయంత్రం డ్రంకెన్ డ్రైవ్ నిర్వహిస్తుండగా ఒక డీసీఎం డ్రైవర్ ఏకనాథ్ సెజు అనే వ్యక్తిని మద్యం సేవించి వాహనం నడుపుతు తూప్రాన్ పోలీసు సిబ్బందికి పట్టు పడగా అతనిని సోమవారం రోజు న్యాయస్థానంలో హాజరుపరచగా మెజిస్ట్రేట్ అతనికి పదివేల రూపాయల జరిమానా విధించారనిప్రజలు మద్యం సేవించి వాహనాలు నడపకుండా జాగ్రత్త వహించాలని తూప్రాన్ పోలీస్ తరపున విజ్ఞప్తి చేస్తున్నామనిఇది తమ ప్రాణాలకు మాత్రమే కాకుండా ఇతరుల ప్రాణాలకు కూడా ప్రమాదకరం అని తూప్రాన్ ఎస్ఐ గంగరాజు తెలిపారు కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ బ్రహ్మయ్య డీసీఎం డ్రైవర్ ఏకనాథ్ సెజు తన ఒక నెల జీతం ఫైన్ గా కట్టానని వాహనం నడిపేటప్పుడు ఇక మీద ఎప్పుడూ మద్యం సేవించి వాహనం నడుపునని అన్నాడు

## బీజేపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెల్లాపూర్ లో జెండా ఆవిష్కరణ




**రామచంద్రపురం, ఏప్రిల్ 06 (సిరి న్యూస్):**

భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెల్లాపూర్ డివిజన్‌లో జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహించారు. బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు మల్లెపల్లి రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు జరిగాయి.తెల్లాపూర్‌లోని ఆటో స్టాండ్ అలియన్స్, శివాజీ సర్కిల్, జ్యోతిరావు పూలే కాలనీ, ఉస్మాన్ నగర్, కొల్లూర్ డబుల్ బెడ్రూమ్ ప్రాంతాల్లో జెండా ఆవిష్కరణ చేపట్టారు. ఈ సందర్భంగా మల్లెపల్లి మమత రాజేందర్ రెడ్డి జెండా ఆవిష్కరించారు.అలాగే తెల్లాపూర్ ప్రాంతానికి చెందిన ప్రియాంక, శైలజ, జ్యోతి, రాధ, సుందర్, అశోక్, కపిల్ తదితరులు బీజేపీ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా మల్లెపల్లి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో బీజేపీ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించడం అభినందనీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రవీణ్ కుమార్, కోటే రవి, నర్సింహా, కృష్ణ యాదవ్, నవారి రాజీ రెడ్డి, మంగలి శ్రీనివాస్, నవారి లక్ష్మారెడ్డి, కొండకళ్ల ముత్యంరెడ్డి, శంకర్, కోటి ప్రవీణ్, రవి, సత్యనారాయణ, శ్రీనివాస్ రెడ్డి, విఠల్ గౌడ్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# రేడియం స్టిక్కర్ రూ.100 కోట్ల మాయాజాలం

- సామాన్యుడిపై బలవంతపు భారం
- ఐదు కంపెనీలకే టెండర్ల ధారాదత్తం
- ప్రైవేటు వ్యక్తులకు ప్రభుత్వ సమాచారం..
- స్టిక్కర్ అప్లోడ్ చేస్తేనే రవాణా శాఖకు ఫిట్నెస్ ఇచ్చే అవకాశం
- ప్రభుత్వ నిర్ణయంతో నాలుగింతలు పెరిగిన స్టికర్ రేట్
- ఇదేనా ప్రజా ప్రభుత్వం?.. అంటూ సామాన్యుల పెదవి విరుపు






**హైదరాబాద్ సిరిన్యూస్ (ప్రత్యేక ప్రతినిధి ):**

తెలంగాణ ప్రభుత్వ రవాణాశాఖలో స్టిక్కర్ పాలసీ సామాన్యుల పాలిట శాపంగా మారింది. రోడ్డు ప్రమాదాల నివారణలో రేడియం స్టిక్కర్ కచ్చితంగా ఉండాలన్న నిబంధన ఇప్పుడు ప్రైవేట్ వ్యక్తులకు కాసులు కురిపిస్తోంది. దీంతో జీవనోపాధి కోసం కమర్షియల్ వాహనాలు కొనుగోలు చేసిన వారికీ ఇప్పటివరకు వందల్లో ఐన ఖర్చు ఇప్పుడు వేల రూపాయలకు మారిపోయింది.తెలంగాణ ప్రభుత్వం కమర్షియల్ వాహనాలకు క్యూర్ కోడ్ తో కూడిన రేడియం స్టిక్కర్ వేసేలా కొత్త నిబంధన తెచ్చారు. ఇందుకోసం 5 కంపెనీలకు ఆ బాధ్యతను అప్పజెప్పారు. రవాణాశాఖ కొత్తగా తీసుకున్న ఈ విధానం వల్ల రేడియం స్టిక్కర్ వేసిన సమాచారాన్ని సదరు ప్రయివేటు వ్యక్తి రవాణాశాఖకు అప్లోడ్ చేయాలి. ఆలా చేస్తేనే వాహన సమాచారం రవాణా శాఖ అధికారులకు కనపడుతుంది. అప్పుడే సదరు వాహనానికి అధికారి ఫిట్నెస్ ఇవ్వగలడు.ఇలా ఒక్క వాహనం ఫిట్నెస్ కోసం మూడు నుండి నాలుగురోజుల సమయం పడుతోంది. కొన్ని కంపెనీలకే స్టిక్కరింగ్ చేసే అవకాశం ఇవ్వడం, లక్షల సంఖ్యలో వాహనాలు ఉండటం సమస్యకు ప్రధాన కారణం.

### పెరిగిన ధరలు.. తరిగిన నాణ్యత..

రవాణాశాఖ తీసుకున్న నిర్ణయం మూలంగా రేడియం స్టిక్కర్ విధానం మూలంగా ఆటోకు 50రూపాయలు అయ్యే ఖర్చు ఏకంగా 200వరకు వెళ్తోంది. ఇక కారుకు 500 రూపాయలు ఉండగా ఇప్పుడు 3నుంచి 4 వేల రూపాయలు, వ్యాన్ ఆపై ఉండే రకరకాల కమర్షియల్ ట్రాన్స్పోర్ట్ వాహనాలకు 10వేల రుపాయల వరకు ఖర్చవుతుందని వాహన దారులు వాపోతున్నారు.ఇది జీవన ఉపాధికోసం కొన్న వాహనాలపై కొత్తగా రుద్దుతున్న ప్రభుత్వ పన్ను.

### ఏడాదికోసారి రేడియం స్టిక్కర్ తప్పనిసరి..

కొత్త విధానంలో ప్రయివేటు వ్యక్తులు వేస్తున్న రేడియం స్టిక్కర్లు ఏడాదికి మించి ఉండవని, ఫిట్నెస్ కావాలంటే ఏడాదికోసారి స్టిక్కర్ వేసుకోవాల్సిందే అని స్వయంగా రవాణాశాఖ అధికారులే చెబుతున్నారట.గతంలో రేడియం స్టిక్కర్ వేస్తే మూడేళ్లు వచ్చేదని ఇప్పుడు 10రేట్లు ఖర్చు పెట్టి వేయిస్తే ఏడాది కూడా వచ్చేలా లేదని వాహనచోదకులు వాపోతున్నారు.ఇలా సామాన్యుడిపై తలకు మించిన భారాన్ని రుద్దే కొత్త ఆలోచన వెనక కోట్ల రుపాయల మాయాజాలం దాగిఉన్నట్టు తెలుస్తోంది.

### స్టిక్కరింగ్లో జాప్యం.. సామాన్యుడికి శాపం..

రేడియం స్టిక్కర్ వేయడంలో సదరు కంపెనీలు జాప్యం చేస్తున్నాయ్.ఇందుకు ఒకవైపు సదరు కంపనీలకు సరిపడా ఉద్యోగులు లేకపోవడం మరోవైపు లక్షల సంఖ్యలో ఉన్న వాహనాల్లో కొంత వరకే చేయాలన్న నిబంధన ఏది ఏమైనా ఆలస్యం మూలంగా కేవలం రోజువారీ ఉపాధి పై ఆధారపడ్డ బడుగు జీవులకు మూడు నుండి నాలుగు రోజులు ఉపాధి కోల్పోవాల్సి వస్తోంది. ఇందుకుతోడు అదనపు ఖర్చు కూడా ఓ పెద్ద సమస్యగా మారింది.

### అప్పనంగా వందకోట్లు ప్రయివేటు పరం

కొత్తగా ఆదాయం పేరిట ప్రభుత్వం తీసుకున్న క్యూర్ కోడ్ విధానం ప్రయివేటు వ్యక్తులకు కోట్లు కుమ్మరిస్తోంది.సగటున ఏడాదికి 100నుండి 130కోట్ల రూపాయల ఆదాయం నేరుగా ప్రయివేటు ప[…] కానుంది.ఇందులో నేరుగా ప్రభుత్వా[…] జరిగే లబ్ది 10శాతం కూడా ఉండదన్[…] జగమెరిగిన సత్యం.

### కొత్త దోపిడీ విధానానికి తెరలేపిందెవ్వరు?

ప్రజా ప్రభుత్వంలో ఉపాధి కల్పించాల్[…] పాలకులే ఇలా ఉపాధి కి విఘా[…] కల్పించే నిర్ణయాలు తీసుకోవడం ప[…] ప్రజల్లో తీవ్ర నిరసన వ్యక్తం అవుతుం[…] ఇటీవల పెరుగుతున్న ప్రమాదాలపై తర[…] సమీక్షలు జరగడం, సమీక్షల్లో వచ్చిన [...] ఆలోచనే ఈ విధానం అని తెలిసింది.[…] దరికి ప్రయోజనం అయ్యేలా కొత్త పా[…] ఆలోచన ఆ అధికారిదే అని సమాచార[…] క్యూర్ కోడ్ విధానం వల్ల ఫిట్నెస్ [...] జాప్యం ఉండదు,అలాగే కొత్తగా ఆదాయ[…] పెంచుకోవచ్చన్న ఆలోచన అ[…] పాలకులకు నచ్చిందట. ఏది ఏమైనా ఇ[…] సామాన్యులకు సంకటాలను తె[…] నిర్ణయాలు ప్రజల్లో అసహనానికి కారణ[…] అవుతాయన్న విషయాన్ని పాలకులు గ[…]నించకపోవడం బాధాకరం.



# మునిపల్లిలో బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**మునిపల్లి ఏప్రిల్ 6 (సిరి న్యూస్)**

భారతీయ జనతా పార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మునిపల్లి మండల కేంద్రంలో ఘనంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. మండల బీజేపీ అధ్యక్షుడు పడమటి నాగిశెట్టి ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో పండిట్ దినదయాళ్ ఉపాధ్యాయ్, డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ చిత్రపటాలకు నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు మాట్లాడుతూబీజేపీ స్థాపించిన తొలి దశ నుంచి నేటి వరకు అనేక మంది నాయకులు, కార్యకర్తలు పార్టీకోసం అహర్నిశలు శ్రమించారని, దేశ భవిష్యత్తును బీజేపీయే వెలుగులోకి తీసుకువస్తోందని పేర్కొన్నారు. రెండు సీట్లతో ప్రారంభమైన బీజేపీ, దేశాన్ని వరుసగా మూడోసారి



పాలించే స్థాయికి ఎదగడం కార్యకర్తల త్యాగఫలమని తెలిపారు.అటల్ బిహారీ వాజ్‌పేయి భారత పరిపాలనకు శాశ్వత పునాదులు వేస్తే, ఆయన శిష్యుడు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దేశాన్ని అభివృద్ధి దిశగా అగ్రగామిగా నిలబెడుతున్నారని చెప్పారు. సాధారణ కార్యకర్తలను ఎమ్మెల్యే, ఎంపీ, కేంద్ర మంత్రులు, ముఖ్యమం[…] స్థాయికి తీసుకెళ్లిన చరిత్ర బీజేపీదే[…] గర్వంగా పేర్కొన్నారు. భవిష్యత్తు బీజ[…]దేనని, కార్యకర్తలు నిరుత్సాహపడకుం[…] మరింత ఉత్సాహంగా పనిచేయాలని పి[…]పునిచ్చారు.కార్యక్రమంలో పెద్దలో[…] సర్పంచ్ రాజు, బొడిశెట్టిపల్లి ఉప సర్పం[…] బస్వరాజ్, మండల ఉపాధ్యక్షు[…] కృష్ణమూర్తి, జైపాల్ రెడ్డి, రవికుమార్, జి[…] బీజేవైఎం నాయకులు నాగేష్ యాదవ్, జిల్లా సీనియ[…] నాయకులు సంగయ్య స్వామి, బూత్ అధ్యక్షులు చిల[…] పరశురామ్, గార్లపల్లి మహేష్, అల్లపురం మల్లే[…] మునిపల్లి గ్రామ బీజేపీ నాయకులు, అభిమాను[…] పాల్గొన్నారు.

## గీతంలో నాలుగు రోజుల ఫార్మాఎక్స్‌ప్లోర్-2026 ప్రారంభం

**రామచంద్రపురం, ఏప్రిల్ 06, ( సిరి న్యూస్ ):**

గీతం విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ ఫార్మసీ ఆధ్వర్యంలో 'ఫార్మాఎక్స్‌ప్లోర్-2026: అధునాతన ఔషధ పరిశోధన అంతరంగం' పేరుతో నాలుగు రోజుల సమగ్ర శిక్షణా కార్యక్రమం సోమవారం ప్రారంభమైంది. ఈ కార్యక్రమం ఈనెల 6 నుంచి 9వ తేదీ వరకు కొనసాగనుంది.బి.ఫార్మసీ చివరి సంవత్సరం విద్యార్థులకు అధునాతన ఔషధ పరిశోధన, ఫార్ములేషన్ అభివృద్ధి, కంప్యూటేషనల్ డ్రగ్ డిజైన్, త్రీడీ ప్రింటింగ్ అనువర్తనాలపై ప్రత్యేక శిక్షణ అందిస్తున్నారు. అలాగే హై-పర్ఫార్మెన్స్ లిక్విడ్ క్రోమాటోగ్రఫీ (HPLC) వంటి ఆధునిక పరికరాలపై ప్రత్యక్ష అవగాహన కల్పి స్తున్నారు.స్కూల్ ఆఫ్ ఫార్మసీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి. శివకుమార్ పర్యవేక్షణలో డాక్టర్ ప్రతీక్ పాఠక్, డాక్టర్ పూజా మిట్టల్ తదితరులు కార్యక్రమాన్ని సమ న్వయం చేస్తు న్నారు.అధునాతన ఔషధ పరిశోధనలో విద్యార్థులకు అనుభవపూర్వక శిక్షణ అందించడం ఈ కార్యక్రమం ముఖ్య లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు.



# గల్లీ గల్లీలో జెండా పండుగ



- **ఊరూరా హోరెత్తిన బిజెపి కార్యకర్తల నినాదాలు..**

**అమీన్ పూర్ ఏప్రిల్ 6 ( సిరి న్యూస్ )**

అమీన్ పూర్ డివిజన్ పరిధిలోని పటేల్ కూడా బీహెచ్ఈఎల్, మెట్రో కాలనీ, చత్రపతి శివాజీ మహారాజ్ చౌరస్తాలో పార్టీ జెండా ఆవిష్కరించారు. భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు హంగరంగా వైభవంగా నిర్వహించారు.మండల పార్టీ అధ్యక్షు[…] ఈర్ల రాజు ముదిరాజ్ మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి బూ[…] స్థాయిలో పార్టీ జెండాను ఎగరవే[…] కార్యకర్తలు పార్టీ సిద్ధాంతాలను ప్రజల్[…] తీసుకు వెళ్లడం జరిగిందని అన్నారు. […] కార్యక్రమంలో గోదావరి అంజిరె[…] రాజేందర్ గౌడ్, శ్రీధర్ రెడ్డి, అనూ[…] శ్రీహరి, నిరంజన్ రెడ్డి, తదితరు[…] పాల్గొన్నారు.

# మీసేవ మూడురోజులుగా నో సేవ !!

- **తెలంగాణా వ్యాప్తంగా ఆగిన సేవలు !!**
- **ఆగిన కోట్ల రూపాయల లావాదేవీలు!**

**పనిచేయని టోల్ ఫ్రీ**

**హైదరాబాద్ సిరిన్యూస్ ప్రత్యేక ప్రతినిధి;**




సులభంగా వేగంగా అనే నినాదంతో ప్రజలకు అన్ని రకాల సేవలు అందించే మీ seva ఇప్పుడు నెమ్మదించింది.ఆలస్యం మూలంగా లక్షల మంది ప్రజలను కష్టాల్లోకి నెడుతోంది.సులభం వేగం అనే మాట పక్కన పెడితే ప్రజలనుండి పిర్యాదులు తీసుకునే టోల్ ఫ్రీ కూడా పనిచేయడం లేదంటే మీ సేవ మూడురోజులుగా ఎంత సేవ చేస్తుందో అర్థం చేసుకోవచ్చు .తెలంగాణ వ్యాప్తంగా గత మూడురోజులుగా మీసేవ సేవలు నిలిచి పోయాయి.ప్రభుత్వ సేవలన్నిటికి మాధ్యమం లా పనిచేస్తున్న మీ సేవ సేవలు నిలిచిపోవడంతో దాదాపు అన్నిరకాల సేవలకు విఘాతం ఏర్పడింది. రెవిన్యూ,ట్రాన్స్పోర్ట్,తో పాటు నిత్యం మీ సేవ ద్వారానే ఆర్థిక లావాదేవీలు జరిపే అన్ని సంస్థలకు 3 రోజులుగా ఎన్నో ఇక్కట్లు ఎదురవుతున్నాయి.గత రెండురోజులుగా సాఫ్ట్వేర్ అప్డేషన్ పేరుతో ఆర్థిక లావాదేవీలు పూర్తిగా ఆగిపోయాయి.సోమవారం అన్ని సేవలకు సంబంధించి ఆర్థిక లావాదేవీలు నడుస్తున్న చెల్లింపులు మాత్రం సదరు శాఖకు వెళ్లక వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఒకవైపు స్టాంపులు మరియు రిజిస్ట్రేషన్ శాఖకు మూడురోజులుగా కోట్ల రూపాయల చెల్లింపులు ఆగిపోయాయి.అందుకుతోడు సమయానికి చెల్లించాల్సిన పన్నులు చెల్లించలేక మీసేవ పుణ్యమా అని అదనపు పన్నులు చెల్లించాల్సి వస్తుంది.ఇది ప్రజలకు అదనపు భారం..

**ఆగిన రిజిస్ట్రేషన్లు ..**

రాష్ట్రంలో మూడురోజులుగా మీ సేవ సాఫ్ట్వేర్ మూలంగా కొత్తగా రిజిస్టేషన్ లు ఆగిపోయాయి.వీటికి చెల్లించాల్సిన చలాన్ లు చెల్లింపులు జరగడంలేదు.దింతో రిజిస్టేషన్లు జరగక అటు కొనుగోలు దారులు,ఇటు అమ్మకం దారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.కేవలం మూడురోజుల్లోనే మీ సేవ సేవల అంతరాయం లక్షల ప్రజలకు సమస్యగా పరిణమించింది.

**చెల్లింపులు జరిగినా ఆయాశాఖలుకు చేరడంలేదట !**

మీ సేవ లో కొద్దిమేర ఆర్థిక లావాదేవీలు సోమవారం మొదలవగా,మూడురోజుల తర్వాత కోట్ల రూపాయల మేర చెల్లింపులు జరుగుతున్నాయి.ఐతే ఇందులో చాలావరకు చెల్లింపులు సదరు వినిగమయోగదారుడు చెల్లించిన శాఖకు చేరడం లేదట దింతో వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన వస్తోంది.

**టోల్ ఫ్రీ నో రిప్లై**

మీసేవ సేవల మూడురోజులుగా ఎలాంటి సేవలకు నోచుకోకపోగా సోమవారం నుండి కనీసం పిర్యాదులు కూడా అందుకోవడం లేదన్న ఆరోపణలు ఉన్నాయ్.వేల సంఖ్యలో ప్రజలు చెల్లింపుకు తాము కట్టిన శాఖలో జమ కాక ఇబ్బందులు పడుతున్నారు.ఇదే విషయమై మీ సేవ సెంట్రల్ డెస్క్ టోల్ ఫ్రీ కి చేస్తే సమాధానం లేదు.ప్రభుత్వ సేవలను నిర్వహించే మీ సేవ కనీసం ఫిర్యాదులను కూడా స్వీకరించే పరిస్థితి లేకపోవడం పట్ల ప్రజల్లో తీవ్ర అసహనం వ్యక్తమవుతోంది.

# రామాయంపేట మండలంల ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక విజయవంతం

**రామాయంపేట, ఏప్రిల్ 6(సిరి న్యూస్)**

ప్రభుత్వ పాలనను ప్రజల ముంగిటకు చేర్చి, వారి సమస్యలకు తక్షణ పరిష్కారం చూపాలనే సత్సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన '99 రోజుల ప్రజాపాలన–ప్రగతి ప్రణాళిక' రామాయంపేట మండలంలో విజయవంతంగా సాగుతుంది.ఇటీవల నిర్వహించిన గ్రామసభలు కేవలం ప్రభుత్వ కార్యక్రమాలుగా కాకుండా, ప్రజా సమస్యల ప్రతిబింబాలుగా మారాయి. క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న కష్టాలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు లభించిన ఈ అరుదైన అవకాశాన్ని గ్రామీణులు సద్వినియోగం చేసుకున్నారు. ఏళ్ల తరబడి పట్టిపీడిస్తున్న తాగునీటి ఎద్దడి, అర్ధాంతరంగా నిలిచిపోయిన సీసీ రోడ్ల నిర్మాణం, అస్తవ్యస్తమైన డ్రైనేజీ వ్యవస్థల వల్ల కలుగుతున్న ఇబ్బందులను ప్రజలు అధికారుల ముందు ఏకరువు పెడుతున్నారు.కొన్ని చోట్ల ప్రజల నిలదీతతో సభలు వాడీవేడిగా సాగుతున్న, అధికారులు సంయమనంతో వ్యవహరించి ప్రతి సమస్యనూ నమోదు చేసుకున్నారు.




బాధితుల నుంచి వినతులు స్వీకరించి, వాటి సత్వర పరిష్కారానికి కచ్చితమైన హామీని ఇవ్వడం గమనార్హం.

**సంక్షేమ పథకాలపై అవగాహన**

సమస్యల స్వీకరణతో పాటు ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలపై అధికారులు విస్తృత స్థాయిలో అవగాహన కల్పించారు. ముఖ్యమంత్రి అల్పాహారం పథకం, ఇందిరమ్మ జీవిత కుటుంబ బీమా వంటి పథకాలు పేద ప్రజల జీవితాల్లో ఎటువంటి మార్పులు తీసుకువస్తాయో వివరించి వారిలో భరోసా కల్పించారు. విద్యార్థుల సంక్షేమంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిన నేపథ్యంలో, మధ్యాహ్న భోజన పథకాన్ని ఇంటర్మీడియట్ స్థాయికి విస్తరించడంపై సర్వత్రా హర్షం వ్యక్తమైంది.వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పుల కోసం పంటల వైవిధ్యం మరియు సేంద్రీయ సాగుపై రైతులను చైతన్య పరుస్తున్నారు. విభిన్న ప్రతిభావంతులకు మోటారు వాహనాల పంపిణీ వంటి మానవీయ కోణాలను వివరిస్తున్నారు. గ్రామ స్థాయిలో పాలన పారదర్శకంగా, జవాబుదారీతనంతో సాగాలనే సంకల్పం ఈ సభల ద్వారా స్పష్టంగా కనిపించింది.

# లయన్ డాక్టర్ ఏలేటి రాజశేఖర్ రెడ్డి కి లయన్స్ అంర్జాతీయ అవార్డు

**మాయంపేట, ఏప్రిల్ 6(సిరి న్యూస్)**

లయన్స్ క్లబ్ రామాయంపేట చార్టర్ సభ్యుడిగా మూడున్నర దశాబ్దాలుగా ఆర్తుల సేవయే పరమావధిగా సేవలందిస్తూ గత రెండున్నర దశాబ్దాలుగా రక్త, అవయవ దానాల అవగాహనకు విశేష కృషి చేస్తూ, అత్య వసర పరిస్థితులలో అవసరము ఉన్నవారికి సేవలందిస్తూ, రక్తదాన శిబిరాలను నిర్వహిస్తూ, రక్త అవయవ దానాల ప్రచారానికి కార్యక్రమాలు నిర్వహిస్తూ ముఖ్యంగా యువతి యువకులకు రక్త, అవయవ దానాలపై అవగాహన కల్పిస్తూ, వృద్ధులకు, ఆపదలో ఉన్నవారికి అన్ని రంగాలలో సేవలందిస్తున్న లయన్ డాక్టర్ ఏలేటి రాజశేఖర్ రెడ్డి కి లయన్స్ అంతర్జాతీయ అధ్యక్షులు లయన్ అరవింద్ పాల్ సింగ్ అభినందిస్తూ ★లయన్స్ అత్యంత ప్రతిష్టాకరమైన, అత్యున్నత పురస్కారం ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ లీడర్షిప్ మెడల్ను, ప్రశంసా పత్రాన్ని★ ఇండియన్ లయన్స్ ఐకాన్ మరియు పాస్ట్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ డాక్టర్ జి. బాబురావు రాజశేఖర్ రెడ్డి చేసిన సేవలను కొనియాడుతూ, అభినందిస్తూ ఆదివారం సాయంత్రం హైదరాబాదు, హకీంపేటలోని ఐవా కన్వెన్షన్ లో జరిగిన "లయన్స్ జిల్లా 320–డి,20వ డిస్టిక్ కన్వెన్షన్" లో జిల్లా గవర్నర్ ఏ. అమర్నాథ్ రావు దంపతులతో కలిసి అవార్డును ప్రధానం చేశారు. రాజశేఖర్ రెడ్డి 56 మార్లు రక్తదానం చేసి యువతి యువకులకు స్ఫూర్తిగా నిలిచి, ప్రాణాపాయకర స్థితిలో ఉన్నవారికి రక్తదానం తో ప్రాణదానం చేస్తున్నారని, రక్తదాన శిబిరంలను నిర్వహిస్తూ, అవయవ దానం ల గురించి విస్తృత ప్రచారం నిర్వహిస్తూ, మారుమూల గ్రామాలలో సైతం అవయవ దానానికి ప్రజలను సంసిద్ధం చేస్తున్నారని డాక్టర్ జి బాబురావు అవార్డును ప్రధానం చేస్తూ అన్నారు. జిల్లా గవర్నర్ లయన్ ఏ.అమర్నాథ్ రావు మాట్లాడుతూ రక్త అవయవదానాలపై రాజశేఖర్ రెడ్డి కృషి అభినందనీయమని, గతంలో కూడా ఉత్తమ సేవలు అందించి నందులకు రాజశేఖర్ రెడ్డి పలుమార్లు అవార్డులు అందుకున్నట్లు గుర్తు చేశారు... మల్టిపుల్ కౌన్సిల్ చైర్మన్ టి. రాజేంద్రప్రసాద్, ఫాస్ట్ మల్టిపుల్ కౌన్సిల్ చైర్పర్సన్ హనుమాన్ల రాజారెడ్డి, దీపక్ బట్టాచార్య, ఆవుల గోపాల్ రావు, చిట్టి ప్రకాశరావు, బసవేశ్వర రావు, బీ.వి బన్సల్, జి ఆర్ సూర్య రాజ్ ఓబులారెడ్డి, డాక్టర్ టి వి పి చారి, శ్యాం కుమార్,గంప రమేష్, మామిడాల శ్రీనివాస్, జనార్దన్ రెడ్డి, గాంధాని శ్రీనివాస్, నగేష్ పంపాటి లు పాల్గొని ప్రతి మాసం గోడపత్రిక, కరపత్రంల ద్వారా రక్త అవయవ దానాల ప్రచారానికి కృషి చేస్తున్నారని అన్నారు.







# ప్రజావాణి విజ్ఞప్తులపై సత్వర పరిష్కారం చూపాలి





- **జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**
- **వివిధ సమస్యలపై ప్రజల నుండి 98 దరఖాస్తుల స్వీకరణ**

**మెదక్ ఏప్రిల్ 06(సిరిన్యూస్)**

ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులు,విజ్ఞప్తులకు సత్వర పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు.సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ , జడ్పీ సీఈఓ ఎల్లయ్య, లతో కలిసి ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంతో పాటు వివిధ ప్రాంతాల నుంచి వ్యయప్రయాసలకోర్చి వస్తున్న ప్రజల సమస్యలను సత్వరం పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలన్నారు.ఫిర్యాదులను శాఖల వారీగా స్వీకరించి వాటి పరిష్కారానికి ప్రాధాన్యమివ్వాలన్నారు. ప్రజావాణిలో వస్తున్న ఫిర్యాదులను పెండింగ్లో ఉంచకుండా వెంటనే పరిష్కరించాలని, తిరస్కరించిన పక్షంలో అందుకు గల కారణాలను అర్జీదారుడికి తెలియజేస్తూ లిఖితపూర్వక వివరణ అందజేయాలన్నారు.ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం98 దరఖాస్తులు వచ్చాయన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు , తదితరులు పాల్గొన్నారు.

# శిక్షణతో పాటు యంత్రాల పంపిణీ



**మునిపల్లి ఏప్రిల్ 6 (సిరి న్యూస్)**

మునిపల్లి మండలంలోని పెద్ద గోపులారం గ్రామంలో గ్రామ స్వరాజ్య సమస్త కుట్టు శిక్షణ కేంద్రం ప్రారంభించారు. గ్రామ మహిళల స్వయం ఉపాధి అభివృద్ధి లక్ష్యంగా ఏర్పాటు చేసిన ఈ కేంద్రంలో 26 మంది మహిళలకు కుట్టు శిక్షణ అందించడంతో పాటు, కుట్టు యంత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ యం. సుధాకర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు రసూల్ పటేల్, గోపులారం సర్పంచ్ మల్లేశం, మాజీ ఎంపీటీసీ పాండు, మాజీ ఎంపీపీ రాంరెడ్డి, వార్డ్ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కౌన్సిలర్ దీన ప్రవీణ్ ఆధ్వర్యంలో సిసి రోడ్ పనులు ప్రారంభం



**జిన్నారం ఏప్రిల్ 6 సిరి న్యూస్**

జిన్నారం మున్సిపాలిటీ పరిధిలో నిలిచిపోయిన పనులకు మళ్లీ శ్రీకారం చుట్టిన కౌన్సిలర్ దీన,ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని సోమవారం రోడ్డు పనులు ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా కౌన్సిలర్ దీన మాట్లాడుతూ... గతంలో రోడ్డు పనులు నిలిపివేయడంతో, తక్షణమే గ్రామ ప్రజల కోరిక మేరకు రోడ్డు పనులను ప్రారంభించామని తెలిపారు. ప్రజలు రోడ్డు సరిగా లేక తీరా ఇబ్బందులు ఎదుర్కొన్నారు అని అన్నారు.తక్షణమే సమస్య గుర్తించి ప్రజల కల నెరవేర్చినందుకు నాకు చాలా సంతోషంగా ఉందని తెలిపారు.రానున్న రోజుల్లో వార్డు అభివృద్ధికి ప్రాధానమిస్తూ వార్డులలో ఉన్న సమస్యలను తీరుస్తానని తెలిపారు.

# అక్రెడిటేషన్ కార్డు దరఖాస్తులకి ఇంకా గడువు ఉన్నది!

- **తొందర పాటు తో తప్పలు చేయొద్దు!**
- **టీయూ డబ్ల్యూ జే జిల్లా నేతలు**

**సంగారెడ్డి, ఏప్రిల్ 6 : (సిరి న్యూస్)**



అక్రెడిటేషన్ కార్డు దరఖాస్తుల కు సంబంధించి సోమవారం వరకే గడువు అనేది పూర్తిగా అవాస్తవం అని టీ యు డబ్ల్యూ జే (ఐ జె యు) రాష్ట ఉపాధ్యక్షుడు ఎం ఎ కే ఫైసల్, జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి, జిల్లా ప్రధాన కార్యదర్శి విష్ణు ప్రసాద్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షుడు అనిల్ కుమార్, ప్రధాన కార్యదర్శి అసిఫ్ పేర్కొన్నారు. ఇంకా జిల్లా స్థాయిలో అక్రెడిటేషన్ కమిటీలు ఏర్పాటు కాలేదని వారన్నారు. ఈ కమిటీ ఏర్పాటు కావడానికి సమయం పడుతుందని అన్నారు. కమిటీ ఏర్పాటు అయిన తర్వాత సమావేశం జరగడానికి మరో రెండు మూడు రోజులు పడుతుంది అని చెప్పారు. రాష్ట్ర స్థాయిలో కూడా కమిటీ సమావేశం జరిగి, కొన్ని నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుందని వివరించారు. అర్హులైన జర్నలిస్టు మిత్రులందరికీ కార్డులు వచ్చే విధంగా కొన్ని గైడ్ లైన్స్ రాబోతున్నాయని చెప్పారు. ఈ కారణంగా దరఖాస్తు చేసుకునే గడువు ఇంకా ఉన్నదని స్పష్టం చేశారు. జర్నలిస్టు మిత్రులు ఎలాంటి ఆందోళన చెందనవసరం లేదని అన్నారు. అందరూ ఒకటే సారి దరఖాస్తు చేస్తున్నందున,సర్వర్ లో కూడా సమస్యలు వస్తున్నాయని చెప్పారు. ఈ తొందర పాటు లో తప్పులు దొర్లే అవకాశం ఉన్నదని వారు అన్నారు. తప్పులు దొర్లితే దరఖాస్తులు తిరస్కరణకు గురవుతాయని పేర్కొన్నారు. గడువు ఇంకా ఉన్నందున ఎలాంటి ఆందోళనకు గురి కావద్దని వారు సూచించారు. రెండు సంవత్సరాల తర్వాత కొత్త కార్డులు వస్తున్నాయని, అర్హులందరికీ అక్రెడిటేషన్ కార్డు రావాలని యూనియన్ నేతలు ఆకాంక్షించారు.

# రేషన్ గోదాం ఆకస్మిక తనిఖీ

**తూప్రాన్ ఏప్రిల్ 6 సిరి న్యూస్**



తూప్రాన్ పట్టణంలోని రేషన్ బియ్యం గోదాం ను సోమవారం రోజు తహసీల్దార్ చంద్ర శేఖర్ రెడ్డి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు గోదాం ఇంచార్జ్ ని వీలైనంత తొందరగా అన్ని రేషన్ షాపులకు మూడు నెలల కోట బియ్యం సరఫరా చేయాలని తహసీల్దార్ సూచించారు స్టేజ్ టు కాంట్రాక్టర్స్ తో మాట్లాడి వీలైనంత తొందరగా గోదాం కి బియ్యం పంపించాలని సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా లారీలను ఏర్పాటు చేయాలని డిఎం సివిల్ సప్లై అధికారుల తో మాట్లాడడం జరిగింది.అని తహసీల్దార్ చంద్ర శేఖర్ రెడ్డి తెలిపారు

# రామాయంపేట నియోజకవర్గ ఏర్పాటుకై ఎంపీకి వినతి



**రామాయంపేట, ఏప్రిల్ 6(సిరి న్యూస్)**

రామాయంపేటను ప్రత్యేక నియోజకవర్గంగా ఏర్పాటు చేయాలని కోరుతూ, ఆదివారం మెదక్ పార్లమెంటు సభ్యులు ఎం. రఘునందన్ రావుకు, రామయంపేట మున్సిపల్ చైర్ పర్సన్ గజవాడ లావణ్య నాగరాజు ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు సూచనలతో, ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు ఆదేశాల మేరకు ఎంపీకి వినతి పత్రం అందజేసినట్లు మున్సిపల్ చైర్ పర్సన్ లావణ్య నాగరాజు గుప్తా తెలిపారు. ఈ విషయమై ఎంపీ రఘునందన్ రావు సానుకూలంగా స్పందిస్తూ.. రామాయంపేట నియోజకవర్గ ఏర్పాటుకు తన వంతు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. నియోజకవర్గ పునర్విభజనలో రామాయంపేట ఏర్పాటుకు అవకాశాలు మెండుగా ఉన్నాయని ఆయన తెలిపినట్లు వివరించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పోచమ్మల నవనీత గణేష్, కౌన్సిలర్లు గుగులోత్ రవి నాయక్, బైరామ్ స్వప్న కుమార్, దేవుని రంజిత్ , డాకి శ్యామల స్వామితో పాటు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చింతల స్వామి, మెదక్ జిల్లా కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్లు చింతల యాదగిరి, దేమే యాదగిరి పలువురు పాల్గొన్నారు.

# నేడు ఎస్ఎస్ సి స్పాట్ కేంద్రాలలో నిరసన ర్యాలీలు

## జిల్లా పీఆర్ టీయూ అధ్యక్షుడు ఏ. మాణయ్య

**అందోలు, మార్చి 06, (సిరి న్యూస్):**



ఎస్ ఎస్ సి మూల్యాంకన పారితోషికం, కులగణన పారితోషికం చెల్లించనందుకు నిరసనగా నేడు టిటిజేఏసీ , యూఎస్ పీసీ జాక్టో ఉపాధ్యాయ జె.ఎ.సి. సంఘాల ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శనలు స్పాట్ కేంద్రాలలో భోజన విరామ సమయంలో నిర్వహించబడతాయని జిల్లా పీఆర్ టీయూ అధ్యక్షుడు ఏ. మాణయ్య ఒక ప్రకటనలో తెలిపారు. యస్.యస్.సి. స్పాట్ మూల్యాంకన విధులు మార్చి 2025లో నిర్వహించిన ఉపాధ్యాయులకు పారితోషికం, తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన కులగణన విధులు నిర్వహించిన ఉపాధ్యాయులకు పారితోషికం చెల్లించాలని పలుమార్లు విజ్ఞప్తి చేసినప్పటికీ ప్రభుత్వం ఇప్పటివరకు చెల్లించకపోవడం పట్ల తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నామన్నారు. కులగణన విధులు పూర్తయి 18 నెలలు అయినా పారితోషికం చెల్లింపులు జరపకపోవడం అన్యాయమన్నారు. 10వ తరగతి మూల్యాంకన విధులకు చెల్లించే పారితోషికం గత 7 సంవత్సరాలుగా పెంచలేదని . ఇంటర్ స్పాట్ రేట్లు రెండుసార్లు పెంచారని ఆయన గుర్తుచేశారు. పదవతరగతి స్పాట్ రేట్లు కనీసం 50 శాతం పెంచాలని, అలాగే ఈ సంవత్సరం స్పాట్ విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులకు మూల్యాంకనం పూర్తి కాగానే ఆలస్యం చేయకుండా వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. సంబంధిత ఉపాధ్యాయులు, ఉద్యోగులు పెద్దసంఖ్యలో పాల్గొని తమ ఆందోళనలు వ్యక్తం చేయాలని విజ్ఞప్తి చేసారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఇప్పటికే చెల్లించగా మిగిలిన అన్ని జిల్లాల 2025 మార్చి ఎస్ఎస్ సి స్పాట్ మూల్యాంకనం పారితోషికం, కులగణన పారితోషికం తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

# హత్య కేసు నిందితుడికి జీవిత ఖైదు

## రూ.30 వేల జరిమానా విధించిన కోర్టు

## మెదక్ జిల్లా ఎస్పీ డి.వి శ్రీనివాస రావు

**మెదక్ ఏప్రిల్,06(సిరిన్యూస్)**




బావను హత్య చేసిన కేసులో నిందితుడికి జిల్లా న్యాయస్థానం జీవిత ఖైదుతో పాటు రూ.30 వేల జరిమానా విధించినట్లు జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు తెలిపారు.వివరాల్లోకి వెళ్తే.. కుటుంబ వివాదాల నేపథ్యంలో నిందితుడు సంతోష్ తన బావపై ద్వేషం పెంచుకుని పథకం ప్రకారం హత్యకు పాల్పడిన ఘటనపై బాధిత కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు మెదక్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో 2023లో ఎస్ఐ రాజు కేసు నమోదు చేశారన్నారు.అనంతరం ఐట సీఐ సంజయ్ కుమార్ దర్యాప్తు చేపట్టారన్నారు.దర్యాప్తులో భాగంగా సంఘటనా స్థలాన్ని పరిశీలించి, నిందితుడి పాత్రను నిర్ధారించే కీలక ఆధారాలను సేకరించారు.తదుపరి పూర్తి సాక్ష్యాధారాలతో చార్జ్‌షీట్‌ను కోర్టులో దాఖలు చేశారన్నారు. విచారణ సమయంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ వెంకటేష్ సమర్థవంతంగా వాదనలు వినిపించారు. సమర్పించిన సాక్ష్యాధారాలను సమగ్రంగా పరిశీలించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి నీలిమ నిందితుడికి జీవిత ఖైదుతో పాటు రూ.30 వేల జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించినట్లు ఎస్పీ తెలిపారు.ఈ కేసులో ప్రస్తుత ఐట మెదక్ టౌన్ సీఐ మహేష్, కోర్ట్ లైజనింగ్ ఆఫీసర్ ఎస్ఐ విఠల్, కానిస్టేబుల్ రవీందర్ గౌడ్, సీడీఓ రామయ్య తదితరులు సహకరించారన్నారు. నిందితుడికి శిక్ష పడడంలో కృషి చేసిన పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు. కుటుంబ వివాదాలను చట్టపరంగా పరిష్కరించుకోవాలని, హింసాత్మక చర్యలకు దూరంగా ఉండాలని ప్రజలకు సూచించారు.

# తెలంగాణ రైజింగ్ 2045 లక్ష్యాలకు వ్యవసాయం కీలకం

- **వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**
- **ఇక్రిసాట్‌లో కొడంగల్ రైతుల శిక్షణా కార్యక్రమానికి హాజరు**




**సంగారెడ్డి, ఏప్రిల్ 6 (సిరి న్యూస్) :**

ప్రజా పాలన–ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ , ఇక్రిశాట్ సంయుక్త ఆధ్వర్యంలో కొడంగల్ నియోజకవర్గానికి చెందిన యువ రైతులకు సాయిల్ హెల్త్ వాలంటీర్లుగా రెండు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని సోమవారం సంగారెడ్డి జిల్లా పటాన్చెరు ఇక్రిశాట్ వ్యవసాయ క్షేత్రంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. కొడంగల్ నియోజకవర్గ పరిధిలోని ఎనిమిది మండలాలకు చెందిన ప్రతి గ్రామం నుంచి ఒక్కొక్క రైతును ఎంపిక చేసి సాయిల్ హెల్త్ వాలంటీర్‌గా శిక్షణ అందించడం జరుగుతుందని వ్యవసాయ అధికారులు తెలిపారు. ఈ శిక్షణలో భూసార పరీక్షలు, పంటల ఎంపిక, పంటల సరళి మార్పులు, వాతావరణ పరిస్థితుల ప్రభావం, అంతర్ పంటల సాగు, సేంద్రీయ వ్యవసాయం వంటి అంశాలపై నిపుణులు వివరంగా అవగాహన కల్పిస్తున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రైజింగ్ తెలంగాణ 2045 లక్ష్యాలకు అనుగుణంగా వ్యవసాయ రంగాన్ని ఆధునీకరించడం, అగ్రిటెక్ వినియోగాన్ని ప్రోత్సహించడం, లాభసాటి పంటలు, పంటల విలువ ,వృద్ధి ద్వారా రైతుల ఆదాయాన్ని పెంచడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. రైతుల ప్రధాన ఆస్తి భూమి అని, భూమి ఆరోగ్యంగా ఉంటేనే పంటల దిగుబడులు పెరిగి రైతుల ఆదాయం మెరుగుపడుతుందని పేర్కొన్నారు. భూమి ఆరోగ్య పరిరక్షణపై రైతుల్లో అవగాహన పెంచడంలో సాయిల్ హెల్త్ వాలంటీర్లు కీలక పాత్ర పోషించాలని సూచించారు. శాస్త్రీయ పద్ధతులు, సాంకేతిక పరిజ్ఞానం గ్రామీణ స్థాయికి చేరేలా వాలంటీర్లు కృషి చేయాలని తెలిపారు. రసాయన ఎరువుల అధిక వినియోగం వల్ల భూమి సారవంతత దెబ్బతింటోందని మంత్రి పేర్కొన్నారు . పంటలమార్పిడి ద్వారా భూసారం పెంపొందించవచ్చని సూచించారు . రైతులు బయో ఫెర్టిలైజర్లు, సేంద్రీయ ఎరువులు వినియోగించడం ద్వారా భూమి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని పేర్కొన్నారు . అంతర్ పంటల సాగు ద్వారా రైతులు అదనపు ఆదాయం పొందడమే కాకుండా నేల గుణాత్మకతను కూడా మెరుగుపరచవచ్చని అన్నారు. వ్యవసాయ యాంత్రిక పద్ధతులు ,టెక్నాలజీ ఆధారంగా లాభదాయక వ్యవసాయాన్ని అభివృద్ధి చేయడం ద్వారా రైతులను ఆర్థికంగా బలోపేతం చేయాలని ప్రభుత్వం సంకల్పించిందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ ముఖ్య శాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్, ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చరల్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ జానయ్య, కొండా లక్ష్మణ్ హార్టికల్చరల్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ రాజిరెడ్డి, హార్టికల్చర్ శాఖ డైరెక్టర్ షేక్ యాస్మిన్ భాషా, ఇక్రిసాట్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ హిమాన్షు పాఠక్, డిప్యూటీ డైరెక్టర్ జనరల్ స్టాన్ఫోర్డ్ బ్లాడే, జడ్పీ సీఈఓ జానకి రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్, వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తలు, రైతులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

# పీఆర్సీ నివేదికను తెప్పించాలి. నిరీక్షణను తప్పించాలి!







- **తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ డిమాండ్**

**రామాయంపేట, ఏప్రిల్ 6(సిరి న్యూస్)**

గత మూడు సంవత్సరాలుగా కాలయాపనతో సాగుతున్న పిఆర్సి కమిటీ నివేదికను వెనువెంటనే తెప్పించాలని, ఉద్యోగ ఉపాధ్యాయుల నిరీక్షణకు తెరదించుతూ పీఆర్సీ అమలుకు చర్యలు చేపట్టాలని తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యవర్గం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. మెదక్ జిల్లా రామాయంపేటలో రాష్ట్ర అధ్యక్షులు కటకం రమేష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారెడ్డి అంజిరెడ్డిల ఆధ్వర్యంలో టీఆర్టీఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్వహించడం జరిగింది. ఇట్టి సమావేశంలో 33 జిల్లాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు కటకం రమేష్, ప్రధాన కార్యదర్శి మారెడ్డి అంజిరెడ్డిలు మాట్లాడుతూ దేశంలో జరుగుతున్న అనిశ్చిత పరిస్థితి కారణంగా ధరలు విపరీతంగా పెరిగి ఉద్యోగులు కొనుగోలు శక్తిని కోల్పోయే పరిస్థితి ఉత్పన్నమైందని ఇప్పటికైనా ప్రభుత్వం ఇట్టి విషయాన్ని గుర్తించి ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లకు పి.ఆర్.సి. ని అమలు చేయాలని కోరారు.ప్రభుత్వం మేధావులు, ఉపాధ్యాయ సంఘాలతో చర్చించి, అన్ని వసతులు మరియు శిక్షణ ప్రక్రియ పూర్తి చేసిన తర్వాతే నూతన విధానాలను అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ స్పష్టం చేసింది. ఈ సమావేశంలో ఉపాధ్యక్షులు కావలి అశోక్ కుమార్, రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి భైతి ఐలయ్య, రాష్ట్ర సభ్యత్వ కన్వీనర్ సుంకిశీల ప్రభాకర్ రావు, మెదక్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యం.ప్రణీద్ కుమార్, కె.నర్సింగరావు, రాష్ట్ర బాధ్యులు స్వర్ణ సమత, నరేందర్ నాయక్, రాజు నాయక్, తుంగూరి సురేష్, తరాల పరమేశ్ యాదవ్, నాగేందర్, పరశురాం, మల్లేష్, రషీద్, 33 జిల్లాల బాధ్యులు, రాష్ట్ర సబ్ కమిటీ సభ్యులు మరియు సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# కొంపల్లిలో ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవ సంబరాలు






**కొంపల్లి,ఏప్రిల్ 07 (సిరి న్యూస్)**

కొంపల్లి పట్టణ పరిధిలోని పట్టణ అధ్యక్షులు సతీష్ సాగర్ ఆధ్వర్యంలో ఘనంగా బీజేపభారతీయ జనతా పార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కొంపల్లి డివిజన్ అధ్యక్షులు సతీష్ సాగర్ ఆధ్వర్యంలో జిల్లా ఇంచార్జి అధ్యక్షులు ఎస్.మల్లారెడ్డి, ఉపాధ్యక్షులు ఆదిరెడ్డి రాజిరెడ్డి మరియు ప్రధాన కార్యదర్శి గిరివర్ధన్ రెడ్డి ముఖ్య అతిథులుగా కొంపల్లి మార్కెట్ రోడ్డు, సెంట్రల్ పార్క్, పోచమ్మ గడ్డ, ఎన్.సి.ఎల్ కాలనీ, జయాబేరి పార్క్, దూలపల్లి, శ్రీనివాస కాలనీ తదితర ప్రాంతాలలో బీజేపీ జెండాలు ఎగురవేసి బీజేపీ స్థాపక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ, సైద్ధాంతిక సిద్ధాంతాలతో, అనునిత్యం దేశం కోసం ధర్మం కోసం పనిచేస్తూ, అర్హులైన చిట్టచివరి వారికే ప్రభుత్వ ఫలాలు అందేలా బీజేపీ కృషిచేస్తుందని తెలిపారు. అనంతరం సతీష్ సాగర్ మాటాడుతూ ప్రస్తుతం బీజేపీ ప్రపంచంలో అతిపెద్ద రాజకీయ పార్టీగా బీజేపీ ఎదగడంలో ఎంతో మంది మహనీయుల కృషి ఉందని తెలుపుతూ, దేశ నాయకులు అడుగుజాడలలో నడిచి రానున్న ఎన్నికల్లో ఈ కొంపల్లి డివిజన్ బీజేపీ కైవసం చేసుకునేలా ప్రతి ఒక్కరు కృషిచేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా మోర్చా అధికార ప్రతినిధి సరిత రావు, జిల్లా నాయకులు జనార్ధన్ రెడ్డి, శివాజీ రాజు,శంకర్ నాయక్, అశోక్, నరసింహ,చక్రధర్, స్థానిక బీజేపీ నాయకులు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### దులపల్లిలో జెండా ఎగరవేసిన నాయకులు

అనంతరం పట్టణ పరిధిలోని దూలపల్లిలో అక్కడి సీనియర్ నాయకుల దుర్గా అశోక్ ఆధ్వర్యంలో బీజేపీ జెండాను ఎగురవేశారు.పట్టణ అధ్యక్షులు మరియు సీనియర్ నాయకులు పాల్గొన్నారు.



# ఆరోగ్యమే మహాభాగ్యం..!







- ఆరోగ్యకరమైన జీవనానికి ఈట్ రైట్ - వాక్
- పోషక విలువలతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలి
- శరీరానికి వ్యాయామాన్ని అందించు ఆరోగ్యకరమైన సమాజానికి నాంది పలుకు
- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

**మెదక్ఏ ప్రిల్,06(సిరిన్యూస్)**

ఆరోగ్యకరమైన జీవనానికి ఈట్ రైట్ – వాక్ ఎంతో ఉపయోగపడుతుందని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ పేర్కొన్నారు.ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో సోమవారం ఆహార భద్రతపై ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని పోస్ట్ ఆఫీస్ సర్కిల్లో ఈట్ రైట్ – వాక్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు.జిల్లా కేంద్రంలోని పోస్ట్ ఆఫీస్ సర్కిల్ నుండి రాందాస్ చౌరస్తా వరకు వాకింగ్ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు.పోలీస్ డిపార్ట్మెంట్ డీఎస్పీ ప్రసన్నకుమార్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ నియంత్రణ పై పటిష్ఠ చర్యలు చేపట్టారన్నారు. ఈట్ రైట్ ఫైట్ డీసీజ్, హెల్త్, ఫుడ్ సేఫ్టీ, సమన్వయంతో చేపట్టిన ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ, ఎడ్యుకేషన్, ఫారెస్ట్, పోలీస్ స్పోర్ట్స్, ఇరిగేషన్, మత్స్యశాఖ, ఇండస్ట్రీస్ జిల్లా పరిషత్,వివిధ శాఖల జిల్లా అధికారులు వారి సిబ్బందితో పాల్గొన్నారన్నారు. సరైన ఆహారం ఆరోగ్య భవిష్యత్తు, ప్లే కార్డులు చేత బూని నినాదాలు చేస్తూ ప్రజలకు అవగాహన కల్పిస్తూ రాందాస్ చౌరస్తా వరకు ర్యాలీ కొనాసాగించారు.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్ హెల్త్ వీక్ కార్యక్రమంపై సుదీర్ఘంగా వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్ మాట్లాడుతూ ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక' – 99 రోజుల కార్యాచరణ లో భాగంగా సోమవారం నుండి వారం రోజులపాటు హెల్త్ వీక్ కార్యక్రమం నిర్వహించబడుతుందన్నారు. జిల్లాలోని ప్రజల్లో ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఈ ర్యాలీని నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. శారీరక ఆరోగ్యం కోసం సమతుల్యమైన ఆహారం తీసుకోవడం ఎంతో అవసరమని, ఫాస్ట్ ఫుడ్కు దూరంగా ఉండి, పండ్లు, కూరగాయలు, ధాన్యాలు వంటి సహజ ఆహారాలను ఎక్కువగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.ఆరోగ్యమే మహాభాగ్యం ఆరోగ్యానికి మించిన సంపద మరొకటి లేదని పోషక విలువలతో కూడిన ఆహారాన్ని తీసుకుని శరీరానికి చక్కటి వ్యాయామాన్ని అందించి ప్రతి వ్యక్తి ఆరోగ్యకరమైన జీవితాన్ని అలవాటు చేసుకోవాలని తెలిపారు. తెలంగాణ సాంస్కృతిక కళాకారులచే ఎయిడ్స్ నివారణపై కళాజాతలు నిర్వహించి, ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్, డి .సి హెచ్ డాక్టర్ శివ దయాల్, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిఎఫ్ఓ జో.జి, డీఈఓ విజయ, బి డబ్ల్యు.ఓ హేమ భార్గవి,ఇరిగేషన్ ఈ.ఈ శ్రీనివాసరావు, జిల్లా పరిశ్రమల అధికారి ప్రకాష్ రావు, క్రీడల నిర్వహణ అధికారి రమేష్, మత్స్య శాఖ అధికారి, మున్సిపాలిటీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు ఏఎన్ఎంలు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.





# పార్టీ ఆవిర్భావం దేశ సుభిక్షానికి ఆధారం

**బీజేపీ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ఎల్లయ్య**



**(సిరి న్యూస్) కొండాపూర్ ఏప్రిల్ 6:**

భారతీయ జనతా పార్టీ ఆవిర్భావం నుంచి దేశ ప్రజల సుభిక్షానికి పాటుపడిందని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎల్లయ్య పేర్కొన్నారు. సోమవారం మండల పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో గొల్లపల్లిలో బిజెపి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ ఆవిర్భానికి శక్తివంచన లేకుండా వాజ్ పేయి, అద్వానీలు కార్యకర్తలుగా దేశ నలమూలల తిరిగి లక్షల మంది సభ్యత్వపరిచి 1980లో పార్టీని స్థాపించారు. దేశంలో జరుగుతున్న అన్యాయాలపై ఎనలేని పోరాటాలు చేసి పోలీసుల లాఠి దెబ్బలు, వారి జైలు జీవితాలను సంగతి గుర్తు చేశారు. బిజెపి పాలనను సుపరిపాలన దిశగా నడిపిస్తూ ప్రపంచానికి తెలియజేశేలా కేంద్రంలో మోడీ పాలన కొనసాగిస్తున్నారన్నారు. ప్రభుత్వం అంత్యోదయ స్ఫూర్తితో.. సుపరిపాలన లక్ష్యంగా దేశ సేవకే అంకితమై, నిరంతరం శ్రమిస్తున్న కోట్లాది మంది భారతీయ జనతా పార్టీ కార్యకర్తలకు పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు హన్మంత్ రెడ్డి, రవీందర్ రెడ్డి,సాయి కుమార్, రాజేందర్ రెడ్డి,సందీప్ గౌడ్, భవాని శివశంకర్ రెడ్డి , నరేష్ నాయక్,మండల ప్రధాన కార్యదర్శి శివ, నాయకులు ప్రవీణ్ గౌడ్, విష్ణువర్ధన్ , వెంకట్ రెడ్డి, మల్లారెడ్డి, జోగి రెడ్డి, మహేష్, హరికృష్ణ, శ్రీనివాస్, సూర్య నాయక్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# రేషన్ దుకాణాలను ఆకస్మిక తనిఖీ చేసిన తహసిల్దార్





**వెల్దుర్తి ఏప్రిల్, 06 (సిరి న్యూస్):**

మెదక్ జిల్లా కలెక్టర్, ఆర్డీవో తూప్రాన్ ఆదేశాలతో సోమవారం వెల్దుర్తి మండల కేంద్రంలో గల పలు రేషన్ దుకాణాలను మండల తహసిల్దార్ శ్రీనివాస్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఇట్టి తనిఖీలో భాగంగా బియ్యము నిల్వ రిజిస్టరును పరిశీలన చేయడం జరిగింది. మూడు నెలలకు సరిపోవు బియ్యము రావలసి ఉండగా కేవలం రెండు వందల బస్తాలు(100 క్వింటాలు) వచ్చాయని,మిగతా బియ్యం మెదక్ నుండి రావలసి ఉన్నదని సదరు డీలర్ తెలియజేశారు. లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు కలుగ జేయవద్దు అని, స్టాక్ రిజిస్టర్ ను సక్రమముగా నిర్వహణ చేయాలని తాహసిల్దార్ ఆదేశించారు. అలాగే లబ్ధిదారులకు చెందవలసిన బియ్యాన్ని అడ్డదారి పట్టించినట్లయితే తగిన చర్యలు తీసుకుంటామని తాహసిల్దార్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ నర్సింగ్ యాదవ్, రెవెన్యూ సిబ్బంది, రేషన్ దుకాణపు డీలర్లు పాల్గొన్నారు.

# మార్కెట్ కమిటీ పాలకవర్గం ను త్వరలోనే ప్రకటిస్తా

- మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు.
- మొట్టమొదటి మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం.

**రామాయంపేట, ఏప్రిల్ 6(సిరి న్యూస్)**




మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటు ద్వారా ఈ ప్రాంత రైతులకు గణనీయమైన లాభం చేకూరుతుందని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు పేర్కొన్నారు. సోమవారం ఆయన ప్రత్యేక చొరవతో రామాయంపేటలో మొట్టమొదటిసారిగా మంజూరైన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్ కమిటీ యార్డులో ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రామాయంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకమండలినీ త్వరలోనే భర్తీ చేయడం జరుగుతుందని సిరి న్యూస్ విలేకరి అడిగిన ప్రశ్నకు సమాధానం గా చెప్పారు.గతంలో ఎన్నో ఏళ్లుగా పాలించిన ప్రభుత్వాలు రామాయంపేట పట్టణ అభివృద్ధిని పట్టించుకోలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పట్టణ అభివృద్ధితో పాటు రైతుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారించి, మొక్కజొన్న పంటకు గిట్టుబాటు ధర కల్పించాలనే లక్ష్యంతో ఈ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించామని తెలిపారు.రాబోయే రోజుల్లో రామాయంపేటను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసే దిశగా ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన చెప్పారు. రైతులు ఈ కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకొని మద్దతు ధర పొందాలని సూచించారు.రామాయంపేట పరిసర ప్రాంతాల రైతులు పండించిన పంటకు సరైన ధర లభించేలా ఈ కేంద్రం దోహదపడుతుందని పేర్కొంటూ ఎమ్మె ల్యేకు రైతులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, స్థానిక రైతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రజనీకుమారి, సీఈవో పుట్టి నరసింహులు, మున్సిపల్ చైర్ పర్సన్ గజవాడ లావణ్య నాగరాజు గుప్తా, వైస్ చైర్మన్ పోచమ్మ ల నవనీత గణేష్, కౌన్సిలర్లు పుట్టి సందీప్ ,దేవుని రంజిత్, రవి నాయక్, గజవాడ నాగరాజు గుప్తా, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సరాపు యాదగిరి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బండారి మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే పిఏస్ రంగ రాజా కిషన్,జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు దేమే యాదగిరి, ఎనిశెట్టి అశోక్ గుప్తా,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చింతల స్వామి, పార్టీ నాయకులు చింతల యాదగిరి, కంభంపాటి విప్లవ కుమార్, బైరం కుమార్, సుందర్ సింగ్, ఫ్లోవెల్ కిష్టారెడ్డి,మహంకాళి దేవస్థానం డైరెక్టర్ ఇసుక ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన జర్నలిస్టులకు అక్రెడిటేషన్ జారీ

- నిరంతరం అక్రిడిటేషన్ దరఖాస్తుల ప్రక్రియ ..
- సమాచార పౌరసంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ సిహెచ్. ప్రియాంక

**రామాయంపేట, ఏప్రిల్ 6 (సిరి న్యూస్)**

జర్నలిస్టుల అక్రిడిటేషన్ దరఖాస్తుల ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని సమాచార పౌరసంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ సిహెచ్. ప్రియాంక గారు ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తుల ప్రక్రియపై ఇటీవల మీడియాలో వస్తున్న వార్తలపై జర్నలిస్టులు ఎటువంటి ఆందోళన చెందవద్దని కమిషనర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర స్థాయిలో ఇప్పటి వరకు వచ్చిన దరఖాస్తులను ఈ నెల 10వ తేదీన జరిగే రాష్ట్ర స్థాయి అక్రిడిటేషన్ కమిటీ సమావేశంలో స్క్రూట్నీ చేసి అర్హులైన జర్నలిస్టులకు కొత్త అక్రిడిటేషన్ కార్డులను మంజూరి చేస్తూ నూతన కార్డులు జారీ చేయడం జరుగుతుందని, అర్హులైన జర్నలిస్టు ఆన్లైన్ లో తమ దరఖాస్తులను అప్లోడ్ చేసుకోవాలని, ఏప్రిల్ మాసంలో అక్రడేషన్ జారీ ప్రక్రియ పూర్తి చేయడం జరుగుతుందని, కమిషనర్ సిహెచ్. ప్రియాంక ప్రకటనలో తెలిపారు. అదేవిధం జిల్లా స్థాయిలో కూడా ఈనెలలోనే జిల్లా కమిటీలు సమావేశాలు ఏర్పాటు చేసి అర్హులైన జర్నలిస్టులకు అక్రెడిటేషన్ లు జారీ చేయడం జరుగుతుందని, కావున జిల్లాలో జిల్లా స్థాయి దరఖాస్తు చేసుకొనే అర్హులైన జర్నలిస్టులు వెంటనే తమ దరఖాస్తులను ఆన్లైన్లో చేసుకోవాలని ఆమె ఆ ప్రకటనలో కోరారు.


# 30 టన్నుల రేషన్ బియ్యం పట్టివేత

**తూప్రాన్ ఏప్రిల్ 6 సిరి న్యూస్**




తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని టోల్ గేట్ వద్ద సోమవారం రోజు వాహనాల తనిఖీలలో భాగంగా లారీ నంబర్ RJ 11 GB 9075 గల దానిని ఆపి పరిశీలించగా అందులో ప్రభుత్వ ప్రజా పంపిణీ పి డి ఎస్ కు చెందిన బియ్యం ఉన్నట్లు గుర్తించి లారీని సీజ్ చేసి తూప్రాన్ పోలీస్ స్టేషన్కు తరలించి డ్రైవర్ను విచారించగా హైదరాబాద్ నుండి మహారాష్ట్రకు వెళ్తున్నట్లు పీడీఎస్ బియ్యం 30 టన్నులు ఉన్నాయని చెప్పడంతో డ్రైవర్ లారీ యజమాని పైన కేసు నమోదు చేసి సంబంధిత సివిల్ సప్లై అధికారులకు అప్పగించామని తూప్రాన్ ఎస్ఐ గంగరాజు తెలిపారు.

# హాయిగా కునుకు స్లీప్ టూరిజానికి యువత సై



బిజీబిజీ జీవితం..అంతా.. గజిబిజి గందరగోళం. తీరికలేని పని.. మానసిక ఒత్తిడిని పెంచేస్తున్నది. అనారోగ్యానికి ఆహ్వానం పలుకుతున్నది. తగినంత విశ్రాంతి దొరక్క.. మనశ్శాంతి దూరమైపోతున్నది. మొత్తంగా.. కంటినిండా నిద్రే కరువైపోతున్నది. ఎక్కువ ఒత్తిడితో నడిచే జీవితంలో చాలా మంది ప్రశాంతమైన నిద్ర కోసం ప్రత్యేకంగా ట్రిప్ ప్లాన్ చేస్తున్నారు. అవును ఇప్పుడు కొత్త ప్రదేశాలను చూడటానికి కాకుండా నిద్ర పూర్తిగా పొందేందుకు పర్యటనలు జరుగుతున్నాయి. ఈ ట్రెండ్ ఎందుకు పెరుగుతోందో..తెలుసుకుందాం.



సాధారణంగా మనం టూరిజం అనగానే కొత్త ప్రదేశాలు చూడడం, సాహసాలు చేయడం లేదా ప్రకృతి అందాలను ఆస్వాదించడం అనుకుంటాం. అయితే 'స్లీప్ టూరిజం' అంటే కేవలం విశ్రాంతి తీసుకోవడం, నిద్రపోవడమే ప్రధాన ఉద్దేశం. వారమంతా కష్టపడి పని చేసిన వాళ్ళు తమకి ప్రశాంతత అవసరమని భావించే వాళ్ళు వీకెండ్‌లో స్లీప్ టూరిజానికి వెళ్తున్నారు. ఇది పూర్తిగా విభిన్నమైన ట్రెండ్, కొత్తగా పుట్టుకొస్తున్న మార్పు. ఇది ప్రయాణానికి సంబంధించిన కొత్త కార్యకలాపం. దీనిని న్యాప్‌కేషన్స్ లేదా ఎన్‌ఎపి హాలిడేస్ అని కూడా పిలుస్తారు.

ప్రస్తుతం 'స్లీప్ టూరిజం' అనే కొత్త ట్రెండ్ వేగంగా విస్తరిస్తోంది. ప్రయాణం, వసతికి వేలు, లక్షలు తగిలేయ్యాలా..? అని తేలిగ్గా తీసేయకండి . మానసిక ప్రశాంతత కోసం ఎంత దూరం వెళ్లడానికైనా ఈతరం సిద్ధం. సుఖ నిద్ర కోసం ఎంతైనా వెచ్చిస్తామంటున్నారు. అయితే నిద్రకు అంత సీన్ ఉందా? అంటే.. నిత్యం బాస్‌తో చీవాట్లు తింటూ.. కలలోనూ పనే అంటూ కలవరించే ఓ యువోద్యోగిని అడిగి చూడండి. వాళ్లకు అది ఎంత ముఖ్యమో చెబుతారు. మార్కుల ఒత్తిడితో సతమతమయ్యే ఓ కాలేజీ అమ్మాయి,అబ్బాయిని పలకరించండి.. వారికి కునుకు ఎంత అమూల్యమో చెబుతారు. ఇదీగాక ఆరోగ్యం, ప్రశాంతత కోరుకునే వారు కూడా అది అవసరమే అంటారు.

'స్లీప్ టూరిజం' అనుభూతిని కేరళలోని అలెప్పీ, హిమాచల్ ప్రదేశ్‌లోని నాకో, పశ్చిమ బెంగాల్‌లోని దువార్స్ ,సిక్కిం రాజధాని గ్యాంగ్‌టాక్‌కు సుమారు 120 కిలోమీటర్ల దూరంలో ఉండే పెల్లింగ్ లో పొందొచ్చు. ఈ టూర్ చేసేవాళ్లు ఆహ్లాదకరమైన ప్రకృతి అందాలను ఆస్వాస్తూ,ప్రకృతికి దగ్గరగా జీవిస్తూ.. మానసిక ప్రశాంతతను పొందుతారు. ఇలాంటి టూర్లలో ఎక్కువగా యోగా సెషన్లు, స్విమింగ్, స్పా చికిత్సలు, ఆరోగ్యకరమైన భోజనంతోపాటు నిద్రకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. ఆయా ప్రాంతాల్లోని హోటల్స్ నిర్వాహకులు కూడా వీరికి తగిన సౌకర్యాలను కల్పిస్తున్నారు. అతిథులకు నిద్రాభంగం కలగకుండా.. గదులను సౌండ్‌ప్రూఫ్‌గా మార్చేస్తున్నారు. తాజాగా, ఈ ట్రెండ్‌పై స్కై స్కానర్ సంస్థ ఓ సర్వే నిర్వహించింది. ఈ సందర్భంగా 70 శాతం మంది భారతీయులు 'స్లీప్ టూరిజానికి' ఆసక్తి చూపుతున్నారని తేల్చింది. వీరిలో 57 శాతం మంది సెలవు దినాల్లో ఆరోగ్యానికే తొలి ప్రాధాన్యం ఇస్తున్నారని వెల్లడించింది.





# ఈ చిన్న జీవులంటే ఏనుగులకు చచ్చేంత భయం..!



సాధారణంగా ఏనుగులకు ధైర్యం ఎక్కువ. సింహాలను సైతం ఎదిరించి మరి ముందుకు సాగుతుంటాయి. కానీ ఈ ఏనుగులకు చిన్న ప్రాణులైన "తేనెటీగలు" అంటే చాలా భయమని మీకు తెలుసా..?

ఓ చిన్న తేనెటీగ అంటేనే ఏనుగుకు భయమా ..? నిజంగా ఇది నిజమే. అవును. ఎంత పెద్ద ఏనుగులైనా చిన్నపాటి కందిరీగలు, తేనెటీగలు చెవుల్లోకి దూరి పెట్టే బాధను, వాటి కాట్లను తలచుకుంటేనే జడుసుకుంటాయి. కాబట్టి, కందిరీగలు, తేనెటీగలున్న ప్రాంతాలకు వెళ్ళేందుకు ఇవి ఏ మాత్రం సాహసించవు.



తేనెటీగలు గుంపులుగా దాడి చేసి ఏనుగును కూడా భయపెడతాయి. తేనెటీగల మిన్ను వినగానే ఏనుగులు పరుగులు తీస్తాయని పలువురు పరిశోధకులు పేర్కొన్నారు. కొన్ని తేనెటీగలు ఏనుగుల చెవుల్లోకి చొరబడి.. తీవ్రమైన బాధను కలిగిస్తాయి. తేనెటీగల కాట్లు ఏనుగుల చెవులు, కళ్ల చుట్టూ ఉన్న సున్నితమైన చర్మంపై పడితే తీవ్ర నొప్పి కలుగుతుంది. కొన్ని దేశాలలో ఏనుగుల బారి నుండి పంటపొలాలను రక్షించుకునేందుకు రైతులు తేనెటీగల పెంపకం చేపట్టారంటేనే.... ఏనుగులు ఎంతగా వాటికి భయపడతాయో అర్థం చేసుకోవచ్చు.

అలాగే, ఏనుగులు ఏదైనా సరే వాసనను చూసి ఇట్టే గుర్తుపడతాయి. గుర్తుపట్టడమేగాకుండా వాటిని జీవితకాలం గుర్తు పెట్టుకుంటాయి కూడా. అంత పెద్దదైన, బలమైన జంతువుకీ ఒక చిన్న తేనెటీగ భయాన్నిస్తుందంటే అది మానవ జీవనానికీ ఒక ఉపమానంలా ఉంటుంది. జీవితంలో ఎవరు చిన్నవారు, ఎవరు పెద్దవారు అనే కంటే, ఎవరు ఎంత తెలివిగా, సమర్థంగా వ్యవహరిస్తారు అన్నదే ముఖ్యం. ప్రకృతి ఈ సమతుల్యతను అద్భుతంగా నిలబెడుతుంది.



The imprint line should be printed legibly as Printed by Published by BADHE JAYASHREE on behalf of BADHE JAYASHREE, printed at and published at PLOT NO. 104, KAPIL KAUSALYA APARTMENT, SHILPA CERENY COUNTY VENCHER, POTHIREDDYPALLY editor BADHE JAYASHREE.